ప్రజా వ్యతిరేక విధానాలపై నిరాహారదీక్షను విజయవంతం చేయండి

సీపీఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామనాయుడు

విశాలాంధ్ర - గొలుగొండ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలపై 30 గంటల నిరాహార దీక్షను జయప్రదం చేయాలని అనకాపల్లి జిల్లా ఈపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి రామనాయుడు పిలుపునిచ్చారు శనివారం మండల కేంద్రమైన గోల్కొండ సాయిబాబు గుడి వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో 30 గంటల నిరాహార దీక్ష వాలు పోస్టులను విడుదల చేశారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నాకిరెడ్డి రామనాయుడు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కారణ విరమించుకొని కడప ఉక్కు పరిశ్రమ పనులు ప్రారంభించి న్యాయం చేయకపోతే ఓటర్లు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్తారని అని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రధానికానిక ప్రత్యేక హెూదా తెస్తామని విభజన హామీ చట్టాలు నెరవేరుస్తామని ప్రభుత్వ పరిశ్రమలు ప్రభుత్వ ఆస్తులను కాపాడి ప్రజా సంక్షేమ పాలన సమాంతరంగా చేస్తామని రైతాంగానే కాపాడుతామని విద్యా వ్యవస్థ విద్యార్థి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని అన్ని రంగాలకు ఎన్నెన్నో మాయమాటలు చెప్పి గద్దినెక్కిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు తో అరెస్టులతో ప్రజాధనాన్ని ఖూనీ చేస్తూ పరిపాలన కొనసాగిస్తుందన్నారు దీనికి వ్యతిరేకంగా ఈ నెల 20 21 తేదీలో 30 గంటలు నిరాహార దీక్ష చేపట్టడం జరుగుతుందని దీనిని జయప్రదం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు జిల్లా రైతు సంఘం నాయకులు మేక సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి మేక భాస్కరరావు ఎస్ వాసుదేవరావు గోల్కొండ సత్యనారాయణ జి.సత్య నారాయణ మఠ్ర అప్పలనాయుడు దొర రాంబాబు లగుడు బాబులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బీసీలను మోసం చేయడమే టీడీపీ లక్ష్యం : ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : బీసీలను మోసం చేయడమే టిడిపి లక్ష్మమని వైయస్ ఆర్సీపీ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ శ్రీమతి వరుదు కల్యాణి అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీసీల తోకలు కత్తిరిస్తానంటే మీకు అవమానంగా అనిపించలేదా అన్నారు. బీసీలను చంద్రబాబు అవమానించినప్పుడు నోరెత్తని అచ్చెన్నాయుడు, ఆ పార్టీ బీసీ నాయకులు ఎన్నికలొస్తున్నాయని రౌండ్ టేబుల్ సమావేశాలు అంటూ బీసీలపై ప్రేమ ఒలకబోస్తుంటే బీసీలంతా నవ్వుకుంటున్నారన్నారు. జయము జయము చంద్రన్న అంటూ భజన చేసింది టీడీపీ బీసీ నాయకులు కాదా అని అచ్చెన్నాయుడును, ఆ పార్టీ బీసీ నాయకులను ప్రశ్నించారు. బీసీ కుటుంబాల్లో ఉన్న యువతకు ఉద్యోగాలిస్తానని, నిరుద్యోగ భృతి ఇస్తానని చంద్రబాబు మోసం చేస్తే ఎందుకు ప్రశ్నించలేదన్నారు. రూ.87,612 కోట్ల రైతు రుణమాఫీ చేస్తానని, రూ. 14,200కోట్ల డ్వాక్రా రుణమాఫీ చేస్తానని చంద్రబాబు మోసం చేస్తే 50శాతానికి పైగా ఉన్న బీసీలు మోసపోతే ఎందుకు ఏ ఒక్క టీడీపీ బీసీ నాయకుడు ప్రశ్నించలేదన్నారు. అచ్చెన్నాయుడు వ్యాఖ్యలను బట్టి ఆయన చాలా ఫ్రస్టేషన్ లో ఉన్నారు అనే విషయం అర్థమవుతోంది. బీసీ కులగణనను కూడా వ్యతిరేకిస్తున్నారు. బీసీ కులగణన అనేది వందేళ్ల క్రితం జరిగింది. కులగణన కోసం బీసీలందరూ కలలుగన్నారు, కులగణన కోసం ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రంలో బీసీ కులగణన జరుగుతుంటే హర్షించాల్సిందిపోయి, స్వాగతించాల్సిందిపోయి ఓట్లు తీసేస్తారు, పథకాలు కట్ చేస్తారు అని అవాకులు, చవాకులు పేలుతూ అచ్చెన్నాయుడు వచ్చి అబద్దాలు చెబుతున్నారన్నారు.

డూప్లికేట్ ఓట్ల తొలగింపు పాదర్శకంగా నిర్వహించాలి

జేసీ కె.ఎస్. విశ్వనాథన్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : అల్లిపురం పరిధిలోని వెంకటేశ్వరమెట్ట సచివాలయం-1ను జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా జారీ చేసేందుకు సిద్ధం చేసిన నోటీసులను పరిశీలించారు. డూప్లికేట్ ఓట్ల తొలగింపులో పాదర్శక విధానాలు పాటించాలని, సదరు ఓటరు అనుమతి తీసుకున్నాకే ఓటును తొలగించాలని స్పష్టం చేశారు. సంబంధిత సచివాలయ పరిధిలోని ఓటర్ల జాబితాను ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు. ఓటర్లు, పోలింగ్ బూత్‌ల నిష్పత్తి గురించి అడిగి తెలుసుకున్నారు. నోటీసుల జారీ ప్రక్రియను సజావుగా పక్కాగా నిర్వహించాలని సూచించారు. కాలపరిమితిని అనుసరించి తదుపరి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ క్రమంలో సచివాలయ సిబ్బంది ప్రగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత రికార్డులను తనిఖీ చేసి పలు సూచనలు జారీ చేశారు. ఆయన వెంట స్థానిక రెవెన్యూ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

వ్యక్తిపై దాడి చేసిన కేసులో నలుగురు ముద్దాయిల అరెస్టు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : మండలంలోని చిన సంపతిపురం గ్రామము దగ్గర ఎలమంచిలి రాంబాబు కొండ్రము గ్రామ నివాసి పై ఈ సంవత్సరం మార్చి 24న పూడిమడక జంక్షన్ వద్ద గల భారత్ వే బ్రిడ్జి నందు డ్యూటీ ముగించుకుని తిరిగి తన ఇంటికి కుంద్రము గ్రామ%శీ% తన మోటారు సైకిల్ పై వెళ్ళుచుండగా వెనుక నుంచి ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మోటారు సైకిల్ పై వచ్చి ఫిర్యాది అయిన ఎలమంచిలి రాంబాబును రాడ్డుతో దాడి చేయడం వలన కుడి చేయి విరిగినది. పై కేసులో సమగ్రమైన దర్యాప్తు చేసి సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా ముద్దాయిలను గుర్తించి నలుగురు ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు రూరల్ సీఐరవికుమార్ తెలిపారు. పోలవరపు రాము ,ఉప్పాడ ప్రసాద్ ఎలియాస్ బద్రి ,నక్కరాజు కొండలరావు,కింతాడ రామకృష్ణ ముద్దాయి నక్కరాజు కొండలరావు నాలుగవ ముద్దాయి ద్వారా ఒకటి రెండు ముద్దాయిలకు డబ్బులు ఇచ్చి ఫిర్యాదిపై దాడి చేయించడం అయినది. దీనికి కారణము మూడవ ముద్దాయి కి ఫిర్యాదుకి వ్యక్తిగత కక్షలు కలవు. సదరు నలుగురు ముద్దాయిలను కోర్టు నందు హాజరపరచగా వారికి రిమాండ్ విధించాలని తెలిపారు.

గ్రంథాలయాల ఉపయోగంపై అవగాహన

విశాలాంధ్ర - వి.మాడుగుల : 56వ జాతీయ గ్రంధా లయ వారోత్స వాలు సందర్భంగా మాడుగుల శాఖా గ్రంధాలయంలో గ్రంథాలయాధికారి యడ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు, నిరుద్యోగులకు గ్రంథాలయాల ఉపయోగంపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు దేశభక్తి పాటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

విశాలాంధ్ర - నక్కపల్లి : బాల్య వివాహాలను నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని నాయకులు అధికారులు అభిప్రాయపడ్డారు. శనివారం బాలికల దినోత్సవం సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయంలో బాల్య వివాహం లను నిర్ములుద్దాం బాలలకు అందుబాటులో న్యాయం అనే కార్యక్రమం ను నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు సమక్షంలో తాసిల్దార్ ఎస్ వి అంబేద్కర్ మండల పరిషత్ పరిపాలనధికారి సీతరామరాజు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ మండల పరిషత్ అధ్యక్షులు వై రత్నం వైస్ ఎంపీపీ లు వీసం నారాయణ రావు, వెలగా ఈశ్వరరావు లు ముఖ్య అతిథి లుగా పాల్గొన్నారు. వైసీపీ కో ఆర్డినేటర్ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ మాట్లాడుతూ బాల్య వివాహాలు చాలా తగ్గియని వీరి కోసం న్యాయ వ్యవస్థ పటిష్టం గా ఉండాలని బాలికల విద్య కు ప్రోత్సహించిన యెడల వారిలో దాగి వున్నా సృజనత్మాకత వ్యక్తి గత అభివృద్ధి ఉంటుందని అన్నారు. ఎన్నికలలో 50%రిజర్వేషన్స్ కు సద్వినియోగం చేసుకొని ప్రగతి బాటలు వేయాలంటే బాల్యం ప్రముఖ పాత్ర పోసిస్తూ బాల్య వివాహాలు అరికట్టాలి అన్నారు. ఈ కార్యక్రమంను సీడ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సమక్షంలో నిర్వహించారు.

ఆటల పోటీల్లో వాలంటీర్లకు శిక్షణ

విశాలాంధ్ర - పాయకరావుపేట : ఆడుదాం ఆంధ్ర కార్య క్రమంలో భాగంగా మండ లంలో పనిచేస్తున్న వాలంటీర్లలో 250 మందిని ఎంపిక చేసి 50 మంది వాలంటరీ చొప్పున ఐదు ఆటల పోటీల్లో శిక్షణ ఇచ్చారు. పాయకరావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వాలంటీర్లకు వాలీబాల్ నందు, మండలంలోని మంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షటిల్ బ్యాడ్మింటన్, పాల్తేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ, ఎస్. నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రికెట్, ఖో ఖో పోటీల నందు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు రత్నం, రవికుమార్, రహమాన్, రవి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ ఇన్‌ఫార్మర్ హత్య

విశాలాంధ్ర - చింతూరు : ఛత్తీస్ ఘడ్ లో మావోయిస్టులు ఒక వ్యక్తిని ఇన్ ఫార్మర్ అనే నెపంతో హత్య చేశారు. కాంకేర్ జిల్లా పకంజూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నేలగోండ గ్రామానికి చెందినవాడు. ఇతను ఫుట్బాల్ ఆడటం కోసం కాంకేర్ జిల్లా వచ్చిన అతన్ని కిడ్నాప్ చేసి అనంతరం కాల్చి చంపారు .ఇది ఇలా ఉండగా ఛత్తీస్ గడ్ ఎన్నికల్లో పోలీస్ లు లక్ష్యం చేసుకుని ప్రెసర్ బాంబ్ పేల్చి వేయడం తో జోగేంద్ర సింగ్ అనే ఐటిబిపి జవాను మృతి చెందారు. నివాళులు అర్పించిన అనంతరం మృతదేహాన్ని స్వస్థలమైన జమ్ము కు పంపారు.

ప్రజా వినతులకు పరిష్కారం చూపాలి

విశాలాంధ్ర - గాజువాక : జగనన్నకు చెబుదాం వేదికగా ప్రజల నుంచి వచ్చే వినతులకు నిర్ణీత కాలంలో చర్యలు తీసు కోవాలని, నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ ఆదేశించారు. గాజువాక మున్సిపల్ జోనల్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, జీవీఎంసీ అధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి 48 వినతులు అందాయి. కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, జోనల్ కమిషనర్ సింహాచలం, తహశీల్దార్ శ్రీవల్లి, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర - సాగర్ నగర్ : జీవీఎంసీ ఎనిమిదవ వార్డు పరిధి లో చిన్న రుషికొండ లో ఉన్నజిల్లా పరిషత్ హై స్కూల్(వాడపాలెం)లో శనివారం శ్రీ రాజు వేగిన ఫౌండేషన్ ఆర్థిక సహాయంతో పాఠశాల విద్యార్థులకు 262 మందికి వైట్ యూనిఫారం 8 వ వార్డు వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడు గుడ్ల పోలిరెడ్డి మరియు వైయస్సార్ సీనియర్ నాయకులు చెన్నై దాస్ చేతులమీదుగా ఈ యొక్క యూనిఫారం అందజేశారు.విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటే ఉన్నత శిఖరాలను అందుకోవచ్చని ఆయన అన్నారు నేటి బాలురే రేపటి పౌరులుగా ఉండాలని అన్నారు చక్కగా చదువుకొని ఇటు తల్లిదండ్రులకు అటు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతతీసుకురావాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాజు వ్యాగనేషన్ ఫౌండేషన్ మేనేజర్.పాఠశాల ప్రిన్సిపాల్ ఎం త్రినాథ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

వైసీపీ బస్సుయాత్రకు విశేష స్పందన : యతిరాజుల

విశాలాంధ్ర - పెందుర్తి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో నిర్వహిస్తున్న వైఎస్ఆర్ పార్టీ బస్సు యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ నగర అధికార ప్రతినిధి యతిరాజుల నాగేశ్వరరావు అన్నారు. వేపగుంట సమీపంలోని అప్పలనరసయ్య కాలనీలో గల వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న ప్రజా సంక్షేమ. అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలందరికీ తెలియజేసేందుకు చేపట్టిన బస్సు యాత్రకు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథంపడుతున్నారని తెలిపారు. అలాగే ప్రభుత్వపథకాలను ప్రజలు మనస్ఫూర్తిగా ఆదరిస్తున్నారని ఆయన వెల్లడించారు. కాగా నవంబర్ చివర వారంలో పెందుర్తి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న బస్సు యాత్రకు ప్రజలందరూ తమ మద్దతుని ఇవ్వాలని నాగేశ్వరరావు ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

మధురవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వారోత్సవాలు

విశాలాంధ్ర - మధురవాడ : దేశ వ్యాపితంగా నవంబరు 14 నుండి 20 వ తేదీ వరకు జరుగు తున్న అఖిల భారత సహకార వారోత్స వాలలో భాగంగా మధురవాడ ప్రాథ మిక వ్యవసాయ పరపతి సంఘం ఆవరణ వద్ద నిర్వహించారు. సహకార శాఖ సహాయ రిజిస్ట్రార్, మధురవాడ పి ఎ సి ఎస్ పర్సన్ ఇంచార్జ్ ఎం రమేష్ బాబు శనివారం సంఘం ఆవరణలో సహకార జెండాను ఎగురవేసి మాట్లాడుతూ సంఘం సభ్యులు, అధికారుల సహాయంతో మరింత అభివృద్ధికి కృషి చేద్దామని తెలిపారు.కాగా పూర్వ ఉపాధ్యక్షులు ఎం పైడిరాజు మాట్లాడుతూ సంఘం తరుపున పెట్రోల్ బంక్ పెట్టాలన్న నిర్ణయాన్ని సంఘం సభ్యులు ఏకగ్రీవంగా వ్యతిరేకత తెలిపారని ,ఉన్నత అధికారుల ఈ నిర్ణయాన్నివిరమించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సహకార విద్యా విభాగం అధికారి సి.హెచ్. సోమేశ్వర రావు, సంఘం సి.ఇ.ఒ. ఎం.అప్పలరాజు, జె.అప్పారావు, సభ్యులు కెరామారావు, ఎన్ సత్యనారాయణ, పి కనకారావు తదితరులు పాల్గొన్నారు.

జుమాల ప్రశాంత్‌కి ఏయూ డాక్టరేట్

విశాలాంధ్ర - యస్.రాయవరం : మండలంలో పెదగు మ్మాలూరు గ్రామానికి చెందిన జుమాల ప్రశాంత్‌కి ఆంధ్ర యూనివర్సిటీ డాక్టరేట్ లభించింది. ప్రశాంత్ గత పది సంవత్సరాలుగా విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తూ జేఎన్టీయూ కాకినాడ యూనివర్సిటీలో అథ్లెటిక్స్ పోటీల్లో గత ఐదు సంవత్సరాల నుండి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులను ఛాంపియన్ గా చేస్తున్నారు. అదే విధంగా ఆంధ్ర యూనివర్సిటీలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో పరిశోధన చేస్తూ డాక్టరేట్ ను పొందారు. దీంతో ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పివిజిడి ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను అందుకున్నారు ప్రశాంత్ ను పలువురు అభినందించారు.

వాహన డ్రైవర్లకి సంక్షేమ బోర్డు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు : ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐటీయూసీ అనుబంధం ఆధ్వర్యంలో పాడేరు లోపల జీప్ స్టాండ్ వద్ద ఆటో అండ్ మోటార్ వాహన డ్రైవర్ల తో నిరసన కార్యక్రమము చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రెహమాన్ పాల్గొని మాట్లాడుతూ ఆటో మోటర్ వాహన డ్రైవర్లకు సంక్షేమ బోర్డు చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది ఆటో, మోటార్ వాహన డ్రైవర్లు ప్రభుత్వ ఉద్యోగాలు లేక స్వయం ఉపాధి పథకం కింద కుటుంబ పోషణకు ఆటోలు, టాటా మ్యాజిక్, వ్యానులు ,టాక్సీలు కొత్త వాహనాలు కొనుగోలుకు ప్రభుత్వం బ్యాంకు అప్పులు ఇవ్వకపోవడంతో ప్రైవేటు ఫైనాన్స్ నుండి అప్పు చేసి వాహనాలు కొనుగోలు చేసి ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తున్న డ్రైవర్లకు బ్రతుకు రక్షణ కరువైందని అన్నారు. ప్రభుత్వాలు డ్రైవర్ల బ్రతుకులకు రక్షణ కల్పించే సంక్షేమ బోర్డు గాని ఉచిత ఇన్సూరెన్స్ పాలసీలు అమలు చేయడం లేదని దీనివల్ల డ్రైవర్లు అనారోగ్యం వచ్చి మంచాన పడినా ప్రమాదం వల్ల మరణించిన వారి కుటుంబం వీధిన పడుతుందని అన్నారు.డ్రైవర్ల అందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రమాదాల నివారణ పేరుతో విడుదల చేసిన 894 గజిట్ నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేసారు.రాష్ట్ర ప్రభుత్వం భారీ పెనాల్టీలు పెంచే జీవోలు 21 మరియు 31 రద్దు చేయాలని అన్నారు. ఆటోలు, మోటార్ వాహనాలపై ఉన్న పాత పోలీస్ ఈ చలనా కేసులను రద్దు చేసి డ్రైవర్లకు జీవనోపాధి కల్పించాలి ప్రమాదంలో మరణించిన డ్రైవర్ కు 10 లక్షల రూపాయలు అనారోగ్యంతో చనిపోయిన డ్రైవర్ కు 5 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇన్సూరెన్స్ బీమా పాలసీ వర్తింపు చేయాలని అన్నారు. పెంచిన డీజిల్ ,పెట్రోలు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రోడ్ టాక్స్ గ్రీన్ టాక్స్ టోల్ పంజా ఫీజులను 30 శాతానికి తగ్గించాలన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా కో కన్వీనర్ అమర్, ఆటో, మోటర్ డ్రైవర్లు సత్తిబాబు, అర్. కార్తీక్, కిముడు అరుణ్, వి.ప్రవీణ్ శివ, భాస్కర్, వణుగు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

గందరగోళం మధ్య సింహాచలం కారిడర్ బీఆర్టీఎస్ పనులు ప్రారంభం

విశాలాంధ్ర - సింహాచలం : గ్రేటర్ విశాఖ 98వ వార్ లో బీఆర్‌టీఎస్ నిర్మాణంలో భాగంగా ఇళ్లు, స్థలాలు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయంగా స్థలాలు చూపిస్తేనే నిర్మాణానికి సహకరిస్తామని నిర్వాసితులు జోన్-8 పట్టణ ప్రణా ళికా విభాగం ఏసీపీ జయరామ్‌కి స్పష్టం చేశారు. సింహాచలం తొలిపావంచా నుంచి పాత అడివివరం కూడలి వరకు రోడ్డు నిర్మాణానికి జీవీఎంసీ అధికారులు రోడ్డుకు ఇరు ప్రక్కల ఉన్న ఇళ్లు, దుకాణాలు నేల మట్టం చేసేందుకు శనివారం పోలీస్ బలగాలతో జేసిబి లతో రంగంలోకి దిగారు . బిఆర్టీస్ నిర్వాసితులకు జీవీఎంసీ కమీషనర్ చెప్పినట్లుగా టీడిఆర్లు, నష్ట పరిహారం చెల్లించాలని జివిఎంసి కో అప్షన్ మెంబర్ బెహర భాస్కరరావు, 98వ వార్డ్ నాయకులు ఎర్ర వరంబాబు, తెదేపా విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి పాశర్ల ప్రసాద్ 98వ వార్డ్ కార్పొరేటర్ పివి, అడవివరం కో-ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు కర్రి అప్పలస్వామి జిల్లా అధికారులను, పోలీస్ వారిని రోడ్డు విస్తరణ చేపట్టడంతో ఆ ప్రాంతంలో నివసిస్తున్న స్థానికులు రోడ్డు విస్తరణ పనులను అడ్డుకోవడం జరిగింది. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఎవరికీ విషయం చెప్పకుండా రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం ఏమిటంటే అధికారులు ను నిలదీయడం జరిగింది కొద్దిసేపు అధికారుల మధ్య అక్కడ స్థానికులు మధ్య గట్టిగా వాగివాదం చోటుచేసుకుంది తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకోవడం జరిగింది దీంతో అధికారులు ఏమి చేయలేక నిస్సహాయ స్థితిలో ఉండిపో వలసిన పరిస్థితి ఏర్పడింది స్థానికులు తమకు న్యాయం జరిగే వరకు తమకు నష్టం జరిగితే సహించమని స్థానికులు అధికారులకు చెప్పడం జరిగింది డిమాండ్ చేశారు. నగర ఉన్నతాధికారులు, ప్రముఖులకు స్థానిక నాయకులు ఫోన్లు చేసిన వారి ఫోన్లు స్విచ్ ఆఫ్ రావటంతో పోలీస్ వారు అరెస్టులు చేసి , పూర్తి పోలీస్ బందోబస్తు తో జేసీబీ లు ఉపయోగించి అయినప్పటికీ వచ్చిన పని పూర్తి చేయకుండా వెళ్లే ప్రసక్తి లేదని సిటీ ప్లానర్ విద్యుల్లత , జివిఎంసి అధికారులు బీఆర్టీఎస్ పనులు ప్రారంభించారు.

సాహిత్యం అంటే పురాణ ఇతిహాసాలు మాత్రమే కాదు

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ గోపాలపట్నం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఇటీవలే జరిగిన బాలల దినోత్సవం పురస్కరించుకొని గోపాలపట్నం కళాసేవా పీఠం నిర్వహించిన భారతీయ కళలు, సాహిత్యం పై వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమం లో నందవరపు సోములు ప్రసంగించారు. సంస్కృతి సాంప్రదాయాలు, సాహిత్యం, కళలతోనే సమాజం వికసిస్తుందని సాహిత్యం అంటే పురాణ ఇతిహాసాలు మాత్రమే కాదని ప్రజల్ని చైతన్యవంతం చేసేది నిజమైనవి కళలు, సాహిత్యమేనని గోపాలపట్నం కళా సేవాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు నందవరపు సోములు అన్నారు.కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ శ్రీమతి టి.వి. కామేశ్వరి దేవి, రిటైర్డ్ గవర్నమెంట్ ఐటీఐ ప్రిన్సిపల్ పి జాకబ్ రాజ్, రిటైర్డ్ గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ ఎం. ఎన్. వి. శ్రీనివాస్, గోరపల్లి బంగార్రాజు, కంపర కనకరాజు, మిద్దె అప్పారావు, భాస్కర్ పాణిగ్రహి, బండారు త్రినాథ్, గోరంట్ల సింహాచలం, ధనపాల్ గజేంద్ర, బల్ల రమణ, కంపర శంకర్రావు మొదలగువారు ప్రసంగించారు. అనంతరం విజేతలకు బహుమతులు మెరిట్ సర్టిఫికెట్లను కార్యక్రమనకు విచ్చేసిన ప్రముఖుల చేతుల మీదుగా అందజేశారు.

వాలాసి అంగన్వాడి పోస్టును భర్తీ చేయాలి

విశాలాంధ్ర - అనంతగిరి : మండలంలోని వాలాసి పంచాయతీ అంగన్వాడి కార్యకర్త నియామకం తొందరగా చేపట్టాలని బిజెపి అరకు నియెజకవర్గ కో కన్వీనర్ శెట్టి రాజు కోరారు. వాలాసి అంగన్ వాడి కేంద్రం లో విధులు నిర్వహిస్తున్న శిరికి. ఈశ్వరమ్మ గత రెండు నెలల క్రితం ఉద్యోగానికి రిజైన్ ఇచ్చినప్పటికీ ఇంకా అంగన్వాడి కార్యకర్త ఉద్యోగానికి అర్హులైన వారిని భర్తీ చేయలేదన్నారు. వాలసి గ్రామస్తులు ఈనెల 10వ తారీఖున జగనన్నకి చెబుదాం కార్యక్రమంలో భాగంగా అర్జీ నమోదు చేసుకుని, వినతి పత్రం అనంతగిరి సిడిపిఓ సంతోషి కుమారి కి అందించినప్పటికీ కార్యరూపం దాల్చలేదు. కార్యకర్త ఉద్యోగానికి ఇప్పటికీ ఎటువంటి నోటిఫికేషన్ వెలువడలేదు. ప్రస్తుతం అంగన్వాడి సహాయకురాలు సెంబి. అమల ఇటు కార్యకర్తగా, సహాయకురాలుగా విధులు ఒకరే నిర్వహించడం కష్టతరమవుతుందని గ్రామస్తులు తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం వారు స్పందించి తమ గ్రామంలో అంగన్వాడీ కార్యకర్త ఉద్యోగానికి నోటిఫికేషన్ వెలువడించి వెంటనే పారదర్శకంగా నియామకాలు చేపట్టాలని సిరగం రామకృష్ణ, రాంప్రసాద్, రామ్మూర్తి, దొర, గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం పై అనంతగిరి సి.డి.పి.ఓ సంతోషి కుమారి ని వివరణ కోరగా వాలాసీ తో పాటు మండలం లో ఐదు కేంద్రాలు ఖాళీ గా ఉన్నాయని వీటికి జిల్లా కలెక్టర్, పిడి ద్వారా నోటిఫికేషన్ విడుదల చేసి అర్హులను నియామకం జరుగుతుందని స్పష్టం చేశారు.

డిగ్రీ కళాశాలలో జన జాతీయ గౌరవ దివాస్ సమావేశం

విశాలాంధ్ర - అరకులోయ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం తో పాటు విశాఖపట్నం నెహ్రూ యువ కేంద్రాల జాతీయ సంయుక్తంగా జన్ గౌరవ దిలాస లో భాగంగా డిగ్రీ కళాశాలలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే భరత్ కుమార్ నాయక్, మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన స్వతంత్ర సమరయోధులను స్మరించుకోవాడం ఆనందదాయకం అన్నారు. అనంతరం ఎన్ వై కే విశాఖపట్నం యూత్ ఆఫీసర్ మహేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడి గిరిజనుల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. యువత దేశాభివృద్ధిలో ముందు ఉండాలని కోరారు. ఎన్ఎస్ఎస్పిఓ లు పి నాగబాబు మాట్లాడుతూ బిర్సా ముండా జన్మ దినాన్ని పురస్కరించుకొని 2021 వ సంవత్సరంలో ఈ అద్భుత కార్యక్రమాన్ని చేపట్టారని చెప్పారు. దేశ వ్యాప్తంగా గిరిజనుల స్వేచ్ఛ కోసం పోరాడిని స్వతంత్ర ఉద్యమకారుల చరిత్రను యువతకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు వై విజయలక్ష్మి, అనితకుమారి, ఎన్ వై కే సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వార్డులో సమస్యలు పరిష్కరించండి : కార్పోరేటర్ రౌతు శ్రీనివాస్ వినతి

విశాలాంధ్ర - పరవాడ : జీవీఎంసీ 79వ వార్డు పరిధిలో గల సమస్యలు త్వరిత గతిన పరిష్కరించాలని ఆ వార్డు కార్పోరేటర్ రౌతు శ్రీనివాస్ విశాఖ మున్సిపల్ కమీషనర్ శ్రీసాయి కాంత్ వర్మకు విన్నవించారు. శనివారం గాజువాక జోనల్ కార్యాలయంలో జోన్ పరిధిలోని సమస్యలపై రివ్యూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రౌతు ముఖ్య సమస్యలను కమిషనర్ గారి దృష్టికి తీసుకువెళ్లారు. టోల్ గేట్ వలన స్థానిక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా జీవీఎంసీకి చెల్లించవలసిన పన్నులు సుమారు రూ.6లక్షల పైబడి టోల్ గేట్ బకాయి ఉన్నప్పటికీ ఇంతవరకు చెల్లించలేదన్నారు. టెండర్ అయిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఫార్మా పరిశ్రమల కాలుష్యంతో పాటు బొగ్గు, ఫ్లయాస్ తో వార్డు ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, దానికి తగిన మిషనరీ సిబ్బందిని ఇవ్వాలని విన్నవించారు. లంకెలపాలెం జంక్షన్‌లో పొల్యూషన్ మోనిటరీ మిషన్ పెట్టాలని, పార్కులలో ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేయాలని, విద్యుత్ దీపాల రిపేర్లు పూర్తిచేస్తూ కొత్త దీపాలు, రింగ్ లైట్లు ఏర్పాటు చేయాలని, తాగు నీటి పైపులైన్లు లేనిచోట పైపులైన్లు వేసి మంచినీటి కొరత తీర్చాలని, చెరువులో జరుగుతున్న నాసిరకం పనులను పరిశీలించాలని కోరారు. అలాగే నిబంధనలు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్న అపార్ట్మెంట్లపై చర్యలు తీసుకోవాలని సందర్భంగా కమిషనర్ కు రౌతు వినతిపత్రం అందజేశారు.

రోడ్లుకు మరమ్మతులు చేపట్టాలంటూ జనసే టీడీపీ నిరసన

విశాలంధ్ర - అచ్యుతాపురం : జనసేన, టీడీపి అధిష్టానం ఆదేశాల మేరకు జనసేన, టీడీపి ఉమ్మడి కార్యాచరణలో భాగంగా శనివారం అనకాపల్లి నుంచి అచ్యుతాపురం రోడ్డు పెద్ద పెద్ద గుంతలు పడి ఎంత అధ్వానంగా ఉన్న పట్టించుకోని అధికార పార్టీ నిర్లక్ష్య వైఖరిపై ఇరుపార్టీ నాయకులు అందరూ కలిసి అచ్యుతాపురం జంక్షన్ నందు మోకాళ్లపై కూర్చొని భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు . వెంటనే రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించాలని లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు . స్థానిక ఎమ్మెల్యే కన్నబాబురాజు భారీ పరిశ్రమల శాఖ మంత్రి అమర్నాథ్ సుమారు 90 కంపెనీలకు పైబడి ఉన్నటువంటి ఎస్ఈజెడ్ కు వెళ్లే రోడ్డు ఎంత దౌర్భాగ్యంగా ఉందో కనిపించడం లేదా, రోడ్ల మరమ్మతులు చేయడం చేతకాదా అని ధ్వజమెత్తారు. సార్వత్రిక ఎన్నికల్లో అధికార పార్టీని ఓడించి జగన్మోహన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పడానికి రాష్ట్ర ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు, అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాగ జగదీష్, ఎలమంచిలి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి రాజన రమేష్, మాజీ జడ్పిటిసి సభ్యులు జనపరెడ్డి శ్రీనివాసరావు, మండలం జనసేన పార్టీ అధ్యక్షులు బైలపూడి శ్రీరామదాసు, డ్రీమ్స్ నాయుడు కూనిశెట్టి రమణ, పుర్రె శ్రీను అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీలోకి ముత్యాల వెంకటేశ్వరరావు..?

మంత్రి విశ్వరూప్ ఎంవిఆర్ ను అందుకే కలిసారా..?
ఆసక్తి రేకెత్తిస్తున్న మంత్రి విశ్వరూప్, ఎంవిఆర్ కలయిక

విశాలాంధ్ర బ్యూరో – అనకాపల్లి : అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి ప్రముఖ వ్యాపారవేత్త, సంఘ సేవకులు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్) చేరబోతున్నారా...? అందుకే మంత్రి విశ్వరూప్ ఎన్.వి.ఆర్ ను కలిసారా...? అనే ఆసక్తికర చర్చ ప్రస్తుతం చక్కర్లు కొడుతుంది.. అనకాపల్లిలో గల ఎం.వి.ఆర్ నివాసంలో మంత్రి విశ్వరూప్ ప్రత్యక్షం కావడం.. ఆయన కుటుంబ సభ్యులతో కలిసి చర్చలు జరపడం మరింత ఆసక్తిగా మారింది.. ఎన్నాళ్లో వేచిన హృదయం అన్నట్లు ఎంవిఆర్ రాజకీయ రంగ ప్రవేశానికి అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆహ్వానం పంపిందా...? అందుకే మంత్రి వచ్చారా..? అనే చర్చ ఎంవిఆర్ అభిమానులతో పాటు జిల్లా ప్రజలలో ఆసక్తి రేపుతుంది..ఎంవిఆర్ జిల్లాలోని పరిచయం అక్కర్లేని పేరు.. సామాజిక, ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల ద్వారా సువరిచితుడైన ముత్యాల వెంకటేశ్వరరావు రాజకీయరంగ ప్రవేశం ద్వారా తన సేవల్ని మరింత విస్తృత పరచాలని ఆలోచనతో రాజకీయ రంగ ప్రవేశానికి ముహూర్తం ముహూర్తం నిర్ణయించుకున్న విషయం తెలిసిందే. త్వరలోనే రాజకీయ రంగ ప్రవేశం అంటూ గత కొద్దికాలంగా చెప్పుకొస్తున్నారు.. రాజకీయరంగ ప్రవేశం చేస్తే ప్రధాన పార్టీలోనే చేస్తానంటూ కూడా ఆయన గతంలోనే చెప్పడం జరిగింది.. ఎన్నికల సమీపిస్తున్న వేళ ఆయన అడుగులు కూడా చాలా వేగంగా కదుపు తున్నారు. ఇంతకీ ఎంవిఆర్ ఏ పార్టీలో చేరబోతున్నారు అంటూ తన అభిమానులు, జిల్లా ప్రజలు ఆశక్తిగా చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి పిన్నే విశ్వరూపు శనివారం ఎం వి ఆర్ నివాసంలో ప్రత్యక్షం అవ్వడం ఇప్పుడు రాజకీయంగా చర్చాంశాని యమైంది. ఎంవిఆర్ రాజకీయ ప్రవేశానికి అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు.. అందుకోసమే మంత్రి యం వి ఆర్ ని కలిసినట్లు.. ఇక జాయినింగ్ ముహూర్తం ఫిక్స్ చేసుకోవడమే తరువాయి అనే రీతిలో ఊహగానాలు వినిపిస్తున్నాయి.. ఇప్పటీ వరకు నిశ్శబ్దంగా ఉన్న అనకావల్లి రాజకీయాలు మంత్రి విశ్వరూపు ఎంవిఆర్ ని కలవడంతో మరింత వేడెక్కాయి.

ఆసక్తిని కలిగించిన చిత్రకళా ప్రదర్శన

విశాలాంధ్ర – మల్కాపురం : స్థానిక మల్కాపురంలోని శాఖ గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం చిత్ర కళా పరిషత్తు ఆధ్వర్యంలో చిత్ర కళా ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనను ప్రముఖ రచయిత కె.సత్తిరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ– చిత్రాలు సమాజాన్ని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు. మన మనోభావాలు తెలియచేయడానికి చిత్రాలు ఎంతో దోహద పడతాయని అన్నారు. ప్రముఖ చిత్రకారులు మరియు చిత్రకళా పరిషత్ అధ్యక్షులు సుంకరి చలపతిరావు మాట్లాడుతూ చిత్రాలలో ఉపయోగించే రంగులు చిత్రకారుని మనోభావాలను ప్రతిబింబిస్తాయని అన్నారు. 64 కళల్లో చిత్ర కళకు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. ఈ ప్రదర్శనను ప్రముఖ న్యాయవాది జి.కె.వి. రాజు , పౌరహక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు టి.శ్రీరామ్మూర్తి, స్థానిక ఉపాధ్యాయులు, విద్యార్థులు సందర్శించి, చిత్రకారులైన ద్వారపూడి శ్రీనివాస మనోహర్ మరియు శివ లను అభినందించారు. ఈ సందర్భంగా ద్వారపూడి శ్రీనివాస మనోహర్ మాట్లాడుతూ– శనివారం మరియు ఆదివారం ఈ చిత్రకళా ప్రదర్శన మల్కాపురం శాఖా గ్రంథాలయంలో ప్రదర్శించ బడుతుందని, స్థానికులు ఈ ప్రదర్శనను ఉదయం మరియు సాయంత్రం ఉచితంగా తిలకించ వచ్చని అన్నారు. గ్రంథాలయ అదికారి వి.అజయ్ కుమార్ చిత్రకారులను సత్కరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీని నిర్వహించారు.

జనసేన పార్టీలో చేరికలు

విశాలాంధ్ర – పద్మనాభం : పద్మనాభం మండలం రేమిడి పంచాయతీలో మాజీ సైనికుడు మోపాడు ఆదినారాయణ మరియు, పెద్ద ఎత్తున యువకులు జనసేన పార్టీలో విశాఖ ఉమ్మడి జిల్లా రూరల్ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు సమక్షంలో భీమిలి జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ పంచకర్ల సందీప్ ఆధ్వర్యంలో జాయిన్ అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సందీప్ మాట్లా డుతూ ఇది మాకు ఎంతో శుభ పరిణామంగా భావిస్తున్నామని రానున్న రోజుల్లో మరిన్ని చేరికలు చేరుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని ప్రస్తుత ప్రభుత్వంపై చాలామంది విరక్తితో ఉన్నారని కక్ష సాధింపు చర్యలతో జనాలను భయభ్రాంతులకు గురి రోజులకి చేస్తున్నారని ఇది రాబోవు రోజులకి శుభ పరిణామంగా భావిస్తున్నామని ఆయన అన్నారు.

గ్రంథాలయంలో యోగా పోటీలు

విశాలాంధ్ర – పాయకరావుపేట : 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పాయకరావుపేట శాఖా గ్రంధా లయంలో సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో యోగా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు ప్రారంభించారు. ఈ యోగా పోటీలకు వేములూరు వరప్రసాద్, వెంకటరమణ, ఎస్.సీతా రామయ్య న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. అలాగే గ్రంథాలయ ఉద్యమం సమాజంపై ప్రభావం అనే అంశంపై చర్చా వేదిక నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ సభ్యులు ఎన్.టి. సీతారామయ్య, ఆర్.వి.రత్నం, తేజోమూర్తుల వెంకటేశ్వర్లు, గ్రంథాలయ అధికారి వామాల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పంటల యాజమాన్య పద్ధతులపై అవగాహన

విశాలాంధ్ర – పద్మనాభం : పద్మనాభం మండలం పాండ్రంగి గ్రామంలో ఉత్తమ పంటల యాజమాన్య పద్ధతులు జీఏపి వరి పంట ధ్రువీకరణలో భాగంగా ఎక్స్టర్నల్ ఇన్స్పెక్టర్ డాక్టర్ ఎస్.రవి సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ ఉద్యానవన ఫల రైతు ఉత్పత్తిదారుల కంపెనీ వారితో ఒప్పందం చేసుకున్న 8 మంది రైతుల యొక్క ధాన్యం నమూనాలను వారి పొలాలకు వెళ్లి రైతుల సమక్షంలో సేకరించడం జరిగింది. ఈ నమూనాలను పురుగు మందులు మరియు ఎరువుల అవశేషాలు ఎంత మోతాదులో ఉన్నాయో పరీక్ష కొరకు బెంగళూరు ల్యాబ్ ఏపీఎస్ ఓపిసిఎ ద్వారా పంపించేందుకు సంబంధిత డాక్యుమెంట్స్ ను జతపరిచి రిజిస్టర్ పార్సెల్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులతో జీఏపి సర్టిఫికేట్ కోసం పాటించవలసిన విధివిధానాల కోసం చర్చించడం జరిగింది. ఈ ఉత్తమ యాజమాన్య పద్ధతుల కు సంబంధించిన ధ్రువీకరణ పత్రం మంజూరు అయిన తర్వాత రైతులు పండించిన ధాన్యాన్ని ఎఫ్ పిఓ ద్వారా మిల్లింగ్ చేసుకుని వచ్చిన బియ్యాన్ని మార్కెట్లో అమ్ముకోవడమే కాకుండా వేరే దేశాలకు కూడా ఎగుమతి చేసుకునే వీలు ఉంటుందని తెలియజేశారు. మనదేశంలో మేలైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించే దిశలో క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఈ పథకాన్ని అభివృద్ధి చేసింది ఈ పథకం దేశీయ అంతర్జాతీయ మార్కెట్ అవసరాలను తీర్చేందుకు ఉత్పత్తుల నాణ్యత పెంపుదల చేసేందుకు వ్యవసాయ కూలీల ఆరోగ్యం వారి భద్రత ఆర్థికంగా నిర్ణయాత్మక శక్తిని పెంచడం తక్కువ పెట్టుబడి తద్వారా రైతులకు అధిక గిట్టుబాటు ధర కల్పించడం ఇండి గ్యాప్ ఫ్రమ్ ప్రధాన ఉద్దేశం. ఈ కార్యక్రమంలో భీమునిపట్నం వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీ బి. విజయ్ ప్రసాద్, జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ చదువుల సుబ్రహ్మణ్యం, మండల వ్యవసాయ అధికారిని శ్రీమతి సి.హెచ్ సంధ్య రత్న ప్రభ, మండల వ్యవసాయ అధికారి పద్మనాభం సింహాచలం ఏఈఓ శ్రీనివాసరావు రమాదేవి, స్థానిక వి.ఏఏ. దిలీప్ విశాఖ ఉద్యాన ఫల సీఈఓ మరియు క్యూ ఎం ఎస్ మేనేజర్ రాజు ఇన్చార్జ్ ఎంపీటీసీ పిన్నింటి రమణ, రైతులు పాల్గొన్నారు .

చలో విజయవాడ గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర – చింతపల్లి : తరతరాలుగా ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న మాదిగల సమస్యలపై మాదిగల సామాజిక న్యాయ మహాసభ" చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సౌత్ ఇండియా చమార్ (మాదిగ) మూమెంట్ నాయకుడు యమ్ రోహిత్ అన్నారు. శనివారం చింతపల్లి వచ్చిన ఆయన స్థానిక ఎస్సీ కాలనీలో తరతరాలుగా నివాసం ఉంటున్న ఎస్సీలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీలు ఎదుర్కొంటున్న సమస్యలపై డిసెంబర్ 7న విజయవాడలో నిర్వహించనున్న సామాజిక న్యాయ మహాసభ గోడ పత్రికను స్థానిక ఎస్సీలతో కలసి ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండి ఏజెన్సీ ప్రాంతాల్లో తరతరాలుగా నివసిస్తున్న ఎస్సీ (మాదిగ) లకు ప్రస్తుతం ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అందక దుర్భరమైన జీవితం గడుపుతున్నారన్నారు. రాజ్యాంగపరమైన హక్కులు, రిజర్వేషన్లు అమలు కాక విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో నిర్లక్ష్యానికి గురవుతున్నారన్నారు. బ్రిటిష్ కాలంలో ఈ ప్రాంతంలో నివసించిన మాదిగలను కొండ మాదిగలుగా గుర్తించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కనీసం ఈ ప్రాంతంలో నివసించడానికి కూడా వీలులేని విధంగా ఉండటం చాలా దుర్మార్గంగా ఉందన్నారు. రాజకీయ పార్టీలు ఈ ప్రాంతంలో ఉన్న ఎస్సీలను కేవలం ఓటు కోసమే వినియోగించుకుంటున్నారని వారికి కల్పించవలసిన సదుపాయాలు కల్పించడం లేదన్నారు. ఈ ప్రాంతంలో నివసిస్తున్న మాదిగలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకొని సంక్షేమ పథకాలు అందజేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

గ్రంథాలయ పుస్తకాల ప్రదర్శన

విశాలాంధ్ర – మాకవరపాలెం : తూటి పాల పంచాయతీ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కోసూరు రాము పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ప్రభుత్వం వారు పాఠశాలకు సరఫరా చేసిన గ్రంథాలయ పుస్తకాలు అన్నింటిని విద్యార్థులకు అందరికీ కనబడేలా ప్రదర్శన ఏర్పాటు చేశారు. విద్యార్థులందరూ ఎంతో ఆసక్తిగా పుస్తకాలు టైటిల్స్ అన్నీ చక్కగా చదివారు. నీతి కథలు బాల గేయాలు, సాహిత్యము జీవిత చరిత్రలు, మహనీయుల చరిత్రలు ఇంగ్లీషు పుస్తకాలు, వ్యాకరణం పుస్తకాలు బాల సాహిత్యం, డ్రాయింగ్ పుస్తకాలు, శాస్త్రవేత్తలకు సంబంధించిన పుస్తకాలు, ఎందుకు ఏమిటి ఎలా పుస్తకాలను ప్రదర్శనలో ఉంచారు. విద్యార్థులు సెలవు రోజుల్లో ఇంటిదగ్గర చదువుకునేందుకు వీలుగా గ్రంథాలయ పుస్తకాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లోవరాజు, సంతోషి, నారాయణరావు పాల్గొన్నారు.

కశింకోట : తాళ్లపాలెం శాఖా గ్రంధా లయం నందు 56వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు కవి సమ్మేళనం మరియు సీనియర్స్ జూనియర్స్ విభాగంలో డిబేట్ కార్యక్రమాలు నిర్వహించారు. కవి సమ్మేళనలో తెలుగు పండిట్స్ ఉపాధ్యాయులు నండూరి ప్రసున్న, ఏ.విజయదుర్గ, కె.నాగరత్నం, ఎస్.పార్వతి, బి. వెంకటలక్ష్మి, కె. మహాలక్ష్మి నాయుడు, పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తెలుగు కవుల్ని మెమొంటోస్తో సత్కరించడం జరిగింది. అనంతరం డిబేట్ పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమం అంతయు గ్రంథాలయాధికారి కె.జగన్నాథం ఆధ్వర్యంలో నిర్వహించడమైనది.

వై ఎపి నీడ్స్ జగన్‌లో భాగంగా ఇంటింటి పర్యటన

విశాలాంధ్ర – రాంబిల్లి : గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం జగనన్న తోనే సాధ్యపడుతుందని,ఆంధ్రప్రదేశ్ కి జగనన్నే ఎందుకు అవసరం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి పర్యటించిన హరిపురం పంచాయతీ సచివాలయం కన్వీనర్ ధూళి అప్పారావు (బుజ్జి) అన్నారు. ఈ సందర్భంగా శనివారం నాడు ఆయన గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్ళి ప్రభుత్వం పేదలకు అందజేసిన సంక్షేమ పథకాలు వివరాలను తెలియ జేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పార్టీల కతీతంగా అర్హత కలిగిన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేశారన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన చేస్తున్న జగనన్నను మరోమారు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా ఆదరించాలని అప్పారావు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు ఉన్నారు.

వారోత్సవాలలో భాగంగా డిబేట్ పోటీలు

విశాలాంధ్ర – రాంబిల్లి : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా రాంబిల్లి మండలం దిమిలి గ్రామంలో గల గ్రంథాల యలంలో శనివారం నాడు గ్రంథాలయాధికారిని ఎస్. శకుంతలా దేవి ఆధ్వర్యంలో విద్యార్థులకు డిబేట్, దేశభక్తి గీతాల పాటల పోటీలు సీనియర్, జూనియర్ విభాగంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర – ముంచింగిపుట్టు : మండలంలోగల జోలాపుట్ పంచాయతీ పరిధిలో గల కుయిలంగి గ్రామంలో గల పాఠశాల విద్యార్థులకు స్థానిక సుమారు 25 మంది విద్యార్థిని విద్యార్థులకు పలకలు స్టడీ మెటీరియల్ స్థానిక ఎంపీటీసీ కమల మండలంలో గల జర్రెల పంచాయితీ సర్పంచ్ బొర్గం బాగ్యావతిలు శనివారం పంపిణీ చేశారు, ఈసందర్భంగా జర్రేల సర్పంచ్ భాగ్యవతి మాట్లాడుతూ ఇప్పటివరకు మండలంలో అనేక పాఠశాలల్లో పేద విద్యార్థులకు పలకలు బుక్స్ పెన్నులు, అట్టలు వివిధ సామాగ్రి తన సొంత నిధులతో అందించమన్నారు నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదిగి మండలానికి గ్రామానికి మంచి పేరు తీసుకుచ్చేలా విద్యాబుద్ధులు నేర్చుకునిపై స్థాయికి వెళ్లాలని ఆమె అన్నారు మండలంలో వివిధ పంచాయతీ పరిధిలో గల పాఠశాలల్లో పేద విద్యార్థులకు నా యొక్క సొంత నిధులు వెచ్చించి పాలకాలు రిబ్బన్లు అట్టాలు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేస్తున్నానని ఆమె అన్నారు ,దీంట్లో భాగంగానే కోయిలంగి పాఠశాల విద్యార్థులకు పలకలు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేసినట్లు ఆమె అన్నారు. అనంతరం ఎంపీటీసీ కమల మాట్లాడుతూ సర్పంచ్ పదవిలో ఉన్న భాగ్యవతి పేద విద్యార్థులకు దృష్టిలో పెట్టుకుని రాజకీయాలలో రాణిస్తూనే ఒక మహిళ సర్పంచ్‌గా ఉంటూ మండలంలో ఎవరు చేయలేనటువంటి సేవా కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు పోవటం సర్పంచ్ భాగ్యవతికిమా పంచాయతీ విద్యార్థుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను కమల అన్నారు, అలాగే పలు పంచాయితీలో విద్యార్థులకు తోచినంత సాయం చేయడానికి కారణం దేశాన్ని రాష్ట్రాన్ని మన ఏజెన్సీ గిరిజన ప్రాంతాన్ని రేపటికి పరిపాలించే వారు మీరే మీరు బాగా చదివి మంచి స్థాయికి ఎదగాలని ఆశతోనే మన మండలంలో నాకు సాధ్యమైనంత స్కూళ్లలో మీకు స్టడీ మెటీరియల్స్ అందించాలని నిర్ణయించుకున్నాని భాగ్యవతి పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు. సాంబశివరావు, వైసీపీ నేత నాయకం సురేష్ బొర్గం సింహాద్రి. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఘనంగా కళంజియం ఉద్యమ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర – మల్కాపురం : దాన్ ఫౌండేషన్, మల్కాపురం కళంజియ సమాఖ్య ఆధ్వర్యంలో 40, 58, 60, 61, 62, 63 వార్డులలో కళంజియం ఉద్యమ దినోత్సవ వేడుకలు. ఘనంగా నిర్వహించారు శనివారం సంస్థచే ఏర్పాటు చేయబడిన కళంజియ పొదుపు సంఘాల జన్మదినోత్సవ వేడుకలు ఏకేసి, కుంచమ్మ కాలనీ, నెహ్రూనగర్, ఇందిరాకాలనీ, జనతా కాలనీ, కాకరలోవ, దుర్గానగర్ మరియు చింతలలోవ ప్రాంతాల్లో కళంజియం ఉద్యమ దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో దీపాల వెలుగుల్లో నిర్వహించుకోవడం జరిగింది. ధాన్ ఫౌండేషన్ వైజాగ్ రీజియన్ కొఆర్డినేటర్ రామ్ కుమార్ గారు మాట్లాడుతూ ఈరోజు కళంజియం పొదుపు సంఘాలు ప్రారంభించిన రోజని , మల్కాపురం ప్రాంతంలో సంఘాలు ప్రారంభించి 19 సంవత్సరాలు అయిందని అన్నారు. ఈ 19 సంవత్సరాల ప్రగతిలో భాగస్వాములైన కళంజియం నాయకులు మరియు సభ్యులకి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేసారు.

62,63 వ వార్డు యు సిడిసిఓ భాను మాట్లాడుతూ కళంజియం సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వం నుండి అందించే అన్ని సదుపాయాలు కళంజి యం సభ్యులందరి అందించేలా సహకరిస్తానని అన్నారు. అలాగే సమాఖ్య కో ఆర్డినేటర్ శ్రీమతి సుభాషిణి మాట్లాడుతూ దాన్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఆరోగ్య, విద్య మరియు జీవనోపాధి కార్యక్రమాలను గురించి వివరించారు. మన ప్రాంతంలో మిగిలిపోయిన పేద వాళ్లందరినీ కళంజియ సభ్యులుగా చేర్చాలని పిలుపునిచ్చారు. సచివాలయం వెల్ఫేర్ సెక్రెటరీ శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు. సమాఖ్య పరిధిలో గల క్లస్టర్లలో ఉన్న పొదుపు సంఘాల మహిళలు వారి కంటే పేదవారు అయిన కుటుంబాలకు బియ్యం, దుప్పట్లు, నిత్యావసర సరుకులు మరియు కొండకర్ల ఇచ్చా ఫౌండేషన్ పిల్లలకి వచ్చిన డబ్బులు దానం చేయాలని నిర్యయించడం జరిగింది . పొదుపు సంఘల ద్వారా తాము పొందిన లబ్దితో తిరిగి సమాజంలో మిగిలిన వారికీ సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. సమాఖ్య మరియు క్లస్టర్ నాయకులు మొదట జ్యోతి ప్రజ్వలన చేసి ఉద్యమ దినోత్సవం గురించి వివరించడం జరిగింది. అనంతరం ప్రతి ఒక్కరూ ఒక దీపం వెలిగించి వాటి సాక్షిగా పేదరిక నిర్మూలన కోసం కలిసికట్టుగా పనిచేస్తాం అనే ప్రతిజ్ఞ చేశారు. కళంజీయం సేవల ద్వారా పేదరికం నుండి బయట పడినవారు, వివిధ రకాలుగా లబ్ధిని పొందినవారు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో 40వ వార్డు శివ గారు, సచివాలయం సిబ్బంది ఫణీంద్ర గారూ, సమాఖ్య నాయకులు, సిబ్బంది మరియు అధిక సంఖ్యలో కళంజియం సభ్యులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలపై రెవెన్యూ అధికారులు ఉక్కు పాదం

విశాలాంధ్ర – పద్మనాభం : పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీ ఏనుగుపాలెం గ్రామంలో గ్రామానికి అనుకొని ఉన్న సర్వే నెంబర్ 317 లో గల కొండపై స్థానికులు కొంతమంది భూ అక్రమ దారులు రాత్రి కి రాత్రే జెసిబి లతో కొండను చదును చేసి కోట్ల విలువైన భూమిని కబ్జా చేసి అక్రమ కట్టడాలను కట్టడం మొదలుపెట్టారు. విషయం తెలుసుకున్న తాసిల్దార్ వేణుగోపాల్ అధికారులను పిలిచి అక్రమ కట్టడాలపై చర్యలు చేపట్టమని ఆదేశించారు .తాసిల్దార్ ఆదేశాలు మేరకు ఆర్ ఐ కోటేశ్వరరావు మరియు రెవెన్యూ సిబ్బంది ఏనుగుపాలెం కొండ దగ్గరికి చేరుకొని అక్రమ కట్టడాలను పరిశీలించి అక్రమ కట్టడాలను తొలగించడం ప్రారంభించారు. ఈ విషయమై తాసిల్దార్ మాట్లాడుతూ ఎటువంటి అక్రమ కట్టడాలనైన ఉపేక్షించేది లేదంటూ సదరు వ్యక్తులు సూచనలు చేశారు. మరలా ఇదే పునరావృతం అయినట్లయితే అక్రమార్కులపై క్రిమినల్ కేసులు పెట్టటానికి కూడా వెనకాడబోమని ఆయన అన్నారు. ఇది ఇలా ఉండగా ఏనుగుపాలెం గ్రామస్తులు అక్రమార్కులకి గత ప్రభుత్వాల హయాంలో ఇళ్ల స్థలాలు కొంతమందికి వచ్చాయని మరి కొంతమందికి ప్రస్తుత ప్రభుత్వంలో కూడా ఇల్లులు వచ్చాయని కొండపై ఇళ్లలో కట్టుకొని నివసిస్తూ ఉన్నారని వాళ్ళకి నివాస స్థలాలు ఉన్నప్పటికీ కూడా నాయకులు అండదండలు పుష్కలంగా ఉండటం వల్ల కోట్ల విలువ చేసే కొండ భూమిని చదును చేసి ఆక్రమించుకుంటున్నారని ఇదే స్థలాన్ని ఇల్లు లేని పేద వాళ్ళకి ఇచ్చినట్లయితే వారికి ఎంతో మేలు చేసిన వారు అవుతారని స్థానికులు అంటున్నారు. గతంలో కూడా పూర్వ తాసిల్దారు ఉన్నప్పుడు కూడా ఇలాగే జరిగిందని అప్పుడు అధికారులు వచ్చి అక్రమ దారులను మందలించి హెచ్చరిక బోర్డు పెట్టారని అన్నారు .దీని కొరకు శాశ్వత పరిష్కారం చూడాలని స్థానికులు కోరుతున్నారు.

ముస్లిం స్మశానవాటికకు రక్షణ కల్పించాలి
సీఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి డిమాండ్

విశాలాంధ్ర – పరవాడ : మండలంలోని రావాడ పంచాయతీ పరిధి గొల్లగుంట గ్రామానికి చెందిన ముస్లిం మైనారిటీల స్మశానవాటికకు రక్షణ కల్పించాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. పూర్వీకుల నుండి స్మశాన వాటికకు ఉపయోగిస్తున్న స్థలాన్ని కొందరు కబ్జాకు యత్నిస్తున్నారన్నారు. ఈక్రమంలో పెన్సింగ్ పోల్స్‌ని సైతం ధ్వంశం చేసారన్నారు. కొందరు తమ సొంత భూమిలో కలుపుకోవాలని ప్రయత్నిస్తున్నారని, తక్షణమే జిల్లా కలెక్టర్ స్పంధించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు కూడా గొల్లగుంట ముస్లిం స్మశానవాటికను పక్కనే ఉన్న గెడ్డ వాగులో చూపించే ప్రయత్నం చేస్తున్నారని గనిశెట్టి మండిపడ్డారు. వాస్తవంగా ఎవరైనా మరణిస్తే ముస్లిం సంప్రదాయం ప్రకారం ఖననం చేసి సమాధులు నిర్మించుకుంటారని అలాంటిది నీరు ప్రవహించే గెడ్డ వాగుల్లో ఎలా ఖననం చేసి సమాధులు నిర్మిస్తారని ప్రశ్నించారు. రెవిన్యూ అధికారులు కూడా భూ యజమానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నావని ఆరోపించారు. ఇప్పటికే ప్రభుత్వ నిధులతో గొల్లగుంట నుండి స్మశాన వాటికకు గ్రావెల్ రోడ్ నిర్మించారని అయితే కిందిస్థాయి అధికారులు యజమానికి అనుకూలంగా వ్యవహరించి స్మశానవాటిక స్థలం కబ్జాకు సహకరిస్తున్నారని అలాంటి అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేసి వారిని విధుల నుండి తొలగించాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. అలాగే ఆ స్థలాన్ని రెవెన్యూ రికార్డుల్లో స్మశానవాటికగా నమోదు చేయాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన చేపడతామని గనిశెట్టి హెచ్చరించారు. వార్డు నెంబర్ షేక్ ఆలీ, గ్రామ పెద్దలు అబ్దుల్ జలీల్, షేక్ యాసీన్, మదీనా, జాకీర్ హుస్సేన్, మహమ్మద్ రఫీ, అజారుద్దీన్, షేక్ బాషా పాల్గొన్నారు.

వాడి వేడిగా మండల సర్వ సభ్య సమావేశం

విశాలాంధ్ర – మాకవరపాలెం : మండల సర్వసభ్య సమావేశ మందిరం లో ఎంపీపీ సత్యనారాయణ అధ్యక్షతన శనివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం వాడి వేడిగా జరిగింది. పలు గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు అభ్యంత రాల ప్రశ్నల పరంపరలతో సభ కొనసాగింది వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను సభ్యులకు తెలియజేసే క్రమంలో ప్రజా ప్రతినిధులు వేదిక ముందుకొచ్చి తమ సమస్యలను ఏ కరువు పెట్టారు. మండలంలో పైప్ లైన్ లు, విద్యాశాఖ,రెవిన్యూ లో,రీ సర్వే మరియు ఓటర్ లిస్టు లో ఉన్న పలు సమస్యలపై శెట్టిపాలెం సర్పంచ్ అల్లురామునాయుడు రాచపల్లి ఎంపీటీసీ ఆర్ వై పాత్రుడు బూరుగుపాలెం ఎంపీటీసీ యర్రాపాత్రుడు జెడ్ గంగవరం సర్పంచ్ వెంకటరమణలు అధికారులను ప్రశ్నించారు. దీనిపై అధికారులు స్పందించి సాధ్యమైనంత వరకు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ప్రసాద్ రావు ఇన్చార్జ్ ఎంపీడీవో సీతామాలక్ష్మి వైస్ ఎంపీపీ రాజారావు కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షుడు నాగేశ్వరరావు రావన్నపాలెం సర్పంచ్ అయ్యప్ప చామంతి పురం సర్పంచ్ బొడ్డు గోవిందు మాకవరపాలెం ఎంపిటిసి రుత్తల సర్వం ఎలక్ట్రికల్ ఏఈ బాలకృష్ణ ఇరిగేషన్ జేఈ రవి ఆర్డబ్ల్యుసి జేఈ శివ ఏపిఎం చినబాబు పలువురు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కళా పోటీలు

విశాలాంధ్ర – పెందుర్తి : శంకర్ ఫౌండేషన్ మద్దిలపాలెం బ్రాంచ్ ఆధ్వర్యంలో కంటి ఆరోగ్యంపై విద్యార్థులకు ప్రత్యేక కళా పోటీలు నిర్వహించినట్లు ఆ సంస్థ పిఆర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ కే. బంగార్రాజు తెలియజేశారు. ఆస్పత్రి నిర్వహకురాలు ఉషా ఆత్మకూరి పర్యవేక్షణలో పాఠశాల విద్యార్థులకు కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. వివిధ పాఠశాలల విద్యార్థులకు రంగులు వేయడానికి కళ్ళజోడుతో పాటు డమ్మీ ఫ్రేమ్ లెన్స్ ను అందించగా వాటిపై విద్యార్థులు వివిధరకాల కళలను ప్రదర్శించారని చెప్పారు. విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొని కొన్ని ఆసక్తికరమైన కళాకృతులను చేసారని తెలిపారు. శంకర్ ఫౌండేషన్ కు చెందిన డాక్టర్ రేష్మి రథ్ , డాక్టర్ ఉష మోహన్, డాక్టర్ నళిని మాట్లాడుతూ ఆధునిక విద్యార్థులు తమ దైనందిన జీవితంలో కంప్యూటర్ పై ఎక్కువగా దృష్టి సారించినందున వారి కంటి ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో కొన్ని ముఖ్యమైన సూచనలు చేసారు. విద్యార్థుల కళాకృతులకు న్యాయనిర్ణేతలుగా డాలీ ధిల్లాన్ వ్యవహరించారు. విద్యార్థులకు కంటి ఆరోగ్యము, కళలపై క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.

ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీల ధర్నా

విశాలాంధ్ర – మారేడుమిల్లి : మారేడు మిల్లి ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడి ఉద్యోగులు అధ్యక్షురాలు ఎన్ రత్నకుమారి ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్రంలో కంటే అదనంగా వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు కనుగుణంగా అంగన్వాడి గ్రాడ్యు యేట్ అమలు చేయాలని, రాష్ట్రంలో ఉన్న అన్ని మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్ గా మార్చాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల రూపాయల వరకు పెంచవలసిందిగా, ఆఖరి జీవితంలో 50% పెన్షన్ మంజూరు చేయవలసిందిగా, హెల్పర్ పెన్షన్ రూపొందించి రాజకీయ జోక్యాన్ని అరికట్టవలసిందిగా ప్రభుత్వ ఉద్యోగులుగా రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలు పెంచి వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సర్వీసులో ఉండి చనిపోయిన వారికి అంగన్వాడి హెల్పర్స్ వర్కర్స్ కుటుంబంలో ఒకరి కి ఉద్యోగం కల్పించాలని బీమా అమలు వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచుతూ గ్యాస్ ప్రభుత్వమే భరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎస్ ప్రసూన, కోశాధికారి ఆర్ గంగాభవాని, సెక్టార్ లీడర్ ఎం.సీతమ్మ, సెక్టర్ లీడర్ ఎస్ ప్రశాంతి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఢిల్లీలో స్కోచ్ గ్రూప్ నిర్వహించిన జాతీయస్థాయి సమ్మిట్‌లో ప్రతిభ కనబరిచిన ప్రాజెక్టులకు అవార్డు ప్రదానం

విశాలాంధ్ర – గొలుగొండ : ఢిల్లీలో స్కోచ్ గ్రూపు నిర్వహించిన జాతీయస్థాయి సమ్మిట్ లో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన ప్రాజెక్టులకు శనివారం అవార్డులు ప్రధానం చేయడం జరిగింది ఈ అవార్డులో మొత్తంగా గ్రామీణ అభివృద్ధి శాఖ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఎస్ ఇ ఆర్ పి కార్యక్రమాలు గాను మన రాష్ట్రానికి మూడు స్కాచ్ అవార్డు లభించాలని అందులో మొదటిగా వైయస్సార్ ఫంక్షన్ కానుకకు ప్లాటినం అవార్డు రావడం విశేషమని అదే విధంగా వైఎస్సార్ చేయూత మహిళ మార్ట్ లకు గోల్డ్ అవార్డు ఎస్ఇఆర్ పి సంస్థకు నిర్మాణం సామర్థ్యాలు పెంపు ఐబి విభాగం కు సిల్వర్ అవార్డు న్యూఢిల్లీలో శనివారం జరిగిన అవార్డుల ప్రధాన ఉత్సవంలో ఎస్ఇఆర్‌పి ముఖ్యకారి నిర్వహణ అధికారి ఎండి ఇంతియాజ్ ఐఏఎస్ పాల్గొని ఈ అవార్డులను స్వీకరించడం జరిగిందన్నారు ఈ అవార్డులు స్వీకరించిన అధికారులకు ఆర్టిఐ రాష్ట్ర కార్యదర్శి జక్కు నరసింహమూర్తి ఉమ్మడి విశాఖ జిల్లా కన్వీనర్ డి సూరిబాబు అల్లూరు జిల్లా కన్వీనర్ ప్రసాదు అనకాపల్లి జిల్లా కన్వీనర్ ఎన్వి రమణ నర్సీపట్నం డివిజన్ కన్వీనర్ డి వీరబాబు తదితరులు అభినందనలు తెలియజేశారు.

దత్తత గ్రామాలను కానిస్టేబుల్స్ తరచుగా సందర్శించాలి : ఎస్పీ కె.వి.మురళీకృష్ణ

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : మిస్సింగ్ కేసులు, అన్ ఐడెంటిఫైడ్ డేడ్ బాడీస్ కేసులను త్వరితగతిన దర్యాప్తు చేసేందుకు డి.సి.ఆర్.బి , ఎస్.సి.ఆర్.బిలలో గల కేసులతో కంపేర్ చేసి చూసి ముఖ్య కూడళ్లు, రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ లో మిస్సింగ్ వ్యక్తి, అన్ ఐడెంటిఫైడ్ డేడ్ బాడి ఫొటోస్ వారి యొక్క వివరాలు గల పోస్టర్ లను అతికించి ట్రేస్ చెయ్యాలని ఎస్పీ కే.వీ. మురళీకృష్ణ ఆదేశించారు.జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించి, దర్యాప్తులో ఉన్న సాధారణ, తీవ్రమైన ముఖ్యమైన కేసులు, ప్రాపర్టీ కేసులు, పోక్సో యాక్ట్ కేసులు, 174 సి.ఆర్.పి.సి కేసులు, గంజాయి కేసులు మిస్సింగ్ కేసులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించి, ఆయా కేసుల్లో దర్యాప్తు పెండింగులో ఉండడానికి గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయుటకు

పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ టీం లను ఏర్పాటు చేసి పెండింగ్ నాన్ బైలబుల్ వారంట్లను ఎగ్జిక్యూట్ చేయటం ద్వారా నిందితులు ఇతర నేరాలకు పాల్పడకుండా అరికట్టవచ్చున్నారు. గంజాయి ఇతర ముఖ్యమైన కేసులలో ఉన్న నిందితులపై త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో శిక్షలు పడేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో దత్తత గ్రామాల కానిస్టేబుల్స్ తరచూ సందర్శిస్తూ గ్రామంలో జరిగే సంఘటనలకు సంబంధించి ముందస్తు సమాచారం సేకరించి, ఎప్పటికప్పుడు స్థానిక ఎస్.హెచ్.ఓ కు తెలియజేసి ఎటువంటి గొడవలు, వర్గ విభేదాలు, రాజకీయ సంఘర్షణలు, అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూడాలన్నారు. రోడ్డు ప్రమాదాలు నివా రించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ఎన్ఫోర్స్మెంట్ కేసు లైన డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ తదితర కేసులు నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో ప్రతిభ కనబరిచిన 24 మంది అధికారులు మరియు సిబ్బందికి ప్రశంసా పత్రాలతో జిల్లా ఎస్పీ సత్కరించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయ భాస్కర్, అదనపు ఎస్పీ (క్రైమ్స్) పి.సత్యనారాయణ రావు, అసిస్టెంట్ కలెక్టర్ స్మరణ రాజ్ ఐఏఎస్., అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీ వి.సుబ్బరాజు, డి.టి.సీ డీఎస్పీ పి.శ్రీనివాసరావు, ఏ.అర్ డీఎస్పీ పి. నాగేశ్వరరావు, ట్రైనీ డీఎస్పీ శ్రీమతి జి.భాగ్యరెడ్డి, ఇన్స్పెక్టర్లు లక్ష్మణ్ మూర్తి, చంద్రశేఖర్, పైడపు నాయుడు, అప్పలనాయుడు, సతీష్, ఎస్సైలు రఘువర్మ, ప్రసాద్, భీమరాజు, జిల్లా సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

జడ్పీ సమావేశం ప్రారంభంలోనే గందరగోళం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సమావేశం శనివారం ఉదయం 9 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా తగిన కోరం లేక మధ్యాహ్నానికి వాయిదా వేశారు. జెడ్ పి సభ్యులకు సకాలంలో సమాచారం తెలియజేసే విషయంలో అధికారుల వైఫల్యం స్పష్టంగా కనిపించింది. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఉదయం 10:30 ప్రారంభం కావలసి ఉండగా తగిన కోరం లేకపోవడంతో సభ్యుల కోసం ఎదురుచూడాల్సి వచ్చింది . ఉదయం 11 గంటలకు జడ్పీ చైర్ పర్సన్ సుభద్ర అధ్యక్షతన సమావేశం మొదలైంది.జిల్లా పరిషత్ సభ్యులకు ముందుగా సమాచారం ఎందుకు ఇవ్వలేదంటూ కొందరు జడ్పీటీసీలు ప్రశ్నించారు. సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యేలు ,ఎంపీలు ఎమ్మెల్సీలు గైర్హాజ రయ్యారు. మంత్రి అమర్నాథ్ కొంతసేపు ఉండి వెళ్ళిపోయారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, చీఫ్ విప్ కరణం ధర్మశ్రీ కూడా సమావేశానికి హాజరు కాలేదు.

గుంతల ఆంధ్రప్రదేశ్ కి దారేది...

విశాలాంధ్ర - చోడవరం : అధికార వై.సి.పి. నాలుగు న్నరేళ్ళ పాలనకు, అడుగడుగునా గోతులు పడ్డ రహదారులే నిదర్శనం అని టి.డి.పి., జనసేన నేతలు అన్నారు. ఇరు రాజకీయ పార్టీలు చొడవరలో శనివారం సంయుక్తంగా "గుంతల ఆంధ్రప్రదేశ్" కు దారేది నిరశన నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి బత్తుల తాతయ్య బాబు, జనసేన ఇంఛార్జి పి.వి.ఎస్.ఎన్.రాజు అధ్యక్షతన చోడవరం డిగ్రీ కళాశాల నుండి నరసయ్యపేట వరకు బి.ఎన్.రోడ్డులో భారీ నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో, నియోజకవర్గంలోని పట్టణ, గ్రామీణ రహదారులన్నీ గోతులు పడి, ప్రయాణం నరక ప్రాయంగా మారిందన్నారు. రహదారి ప్రయాణం కారణంగా ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు అని తెలిపారు. సంక్షేమం అంటూనే రాష్ట్రంలో సమ్" క్షామం " సృష్టిస్తున్న అధికార పార్టీ ఆగడాలకు చెల్లు పెట్టాలని జనసేన చోడవరం నియోజకవర్గ ఇన్చార్జి పి.వి.ఎస్.ఎన్.రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనూరు మల్లునాయుడు, జనసేన పట్టణ అధ్యక్షుడు కర్రి రమేష్, గూనూరు మూలు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

30 రోజులలో రోడ్లను మరమ్మతులు చేయకపోతే
మంత్రిని రోడ్లపై తిరగనివ్వం : జనసే, టీడీపీ

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : మండలంలో భవులవాడ, దర్జీ నగర్ కాలనీలో టీడీపీ-జనసేన పార్టీల ఆధ్వర్యంలో గుంతల రోడ్లపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, జనసేన ఇన్చార్జి పరుచూరి భాస్కరరావు మాట్లాడుతూ. రోడ్లపై గుంతలు పుడ్చలేని ముఖ్యమంత్రి మూడు రాజధానులు ఎలా కడతారని, మంత్రి గుడివాడ అమర్నాథ్ అనకాపల్లిని గుంతలుపల్లిగా మార్చారని, రోడ్లపై గుంతలు పూడ్చకపోతే టీడీపీ-జనసేన శ్రేణులు బిక్షాటన చేసి మరమ్మత్తులు చేస్తామన్నారు. 30రోజులలో రోడ్లను మరమ్మత్తులు చేయకపోతే మంత్రి గుడివాడ అమర్నాథ్ ను రోడ్లపై తిరగనివ్వం అన్నారు. సైకో జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం గుంతలప్రదేశ్ గా మార్చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు బొర్రా నాగరాజు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ, పార్టీ నాయకులు కొణతాల శ్రీనివాసరావు, కాయల మురళి, మాజీ సర్పంచ్ కొట్ని సరోజినీ - ఈశ్వరరావు, ఎంపీటీసీ తోతాడ విజయ్,కర్రి బాబీ, పచ్చికూర రాము, తలారి కాశీనాయుడు, బత్తుల లక్ష్మీ రమేష్, చోప్పా రమణ, జనసేన నాయకులు బుద్ధి రెడ్డి చిన్నా, మజ్జి అర్జున్ రావు, మంగా ఈశ్వర్, గెంజీ సత్యారావు, పావాడ కామరాజు, గంగుపాం జగదీష్, మజ్జి సీతా, సిరిగిడి సాయి, టీడీపి నాయకులు చెక్కల శ్రీను, తులసి, అమరావతి, రెహ్మాన్, పరమేష్, వేపాడ కాసు, నాగేశ్వరరావు, పిల్లా కొండబాబు పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతంలో ప్రమాదం.. యువకుడు మృతి

విశాలాంధ్ర - చింతపల్లి : చింతపల్లి, పాడేరు ప్రధాన రహదారి లోని వంగసార వంతెన వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం ఉదయం చోటు చేసుకుంది. ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు కొత్తపాలెం పంచాయతీ పరిధిలోని వంగసార ప్రధాన రహదారి వంతెన వద్ద తెల్లవారుజామున పర్యటక ప్రాంతాన్ని తిలకించేందుకు స్కూటీ పై ప్రయాణిస్తున్న యువకుడు దట్టంగా కమ్ముకున్న పొగ మంచు కారణంగా వాహనం అదుపు తప్పడంతో వంతెన డివైడర్ ను ఢీకొట్టి రహదారిపై పడడంతో తలకు గాయమైంది. వెనుకగా వస్తున్న ఆర్టీసీ బస్సులోని ప్రయాణికులు, సిబ్బంది సపర్యలు చేసి అంబులెన్స్ కు సమాచారం అందించారు. అంబులెన్స్ అక్కడికి చేరుకునే లోపే యువకుడు మృతి చెందినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ విషయాన్ని స్థానికులు చింతపల్లి పోలీసులకు సమాచారం అందించడంతో విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై అరుణ్ కిరణ్ తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఎస్సై అందించిన వివరాల ప్రకారం నర్సీపట్నం మండలం జోగినాధుని పాలెం గ్రామానికి చెందిన కొల్లి తరుణ్ కుమార్ (19) గా గుర్తించడం జరిగిందన్నారు. మృతదేహాన్ని చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయ్యప్ప మాల ధారణ లో ఉన్న తరుణ్ కుమార్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని అన్నారు. ప్రమాదం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని, మృతదేహానికి పంచనామ నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందని ఎస్ఐ అరుణ్ కిరణ్ తెలిపారు.

ఘనంగా ప్రెసిడెన్షియల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ప్రెసిడెన్షియల్ స్కూల్ తమ వార్షికోత్సవ వేడుకలు - స్పెక్ట్రమ్ 2023ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ సదస్సుకు ఎన్ ఎస్ టి ఎల్ సైంటిస్ట్ డాక్టర్ హెచ్.ఎస్.దాస్, అర్జున పురస్కార గ్రహీత, లాన్ టెన్నిస్ క్రీడాకారులు సాకేత్ మైనేని, విశాఖ వ్యాలీ స్కూల్ డాక్టర్ ఈశ్వరి ప్రభాకర్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగంలో యాజమాన్యం చూపుతున్న అద్భుతమైన చొరవను దేశ నిర్మాణంలో వారు పోషిస్తున్న కీల పాత్రను అభినందించారు. స్పెక్ట్రం ను స్కూలు విద్యార్థులు, సిబ్బంది. సమిష్టిగా అద్భుతంగా రూపొందించి పిల్లల తల్లితండ్రులను మరియు అతిథులను వార్షిక కార్యక్రమాలతో అలరించారు. ప్రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు స్పెక్ట్రం లోని ప్రతి రంగును అందంగా చూపించే ప్రయత్నం చేసారు. స్పెక్ట్రం ప్రదర్శన ఆద్యంతం ప్రతిభను ప్రదర్శిస్తూ కొనసాగినది. ప్రెసిడెన్షియల్ స్కూల్ 3000 మందికి పైబడిన విద్యార్థుల అవసరాలను తీర్చటం మరియు వారిని క్రమశిక్షణతో 21వ శతాబ్దపు సాంకేతిక నైపుణ్యతతో సమర్థవంతులుగా తీర్చిదిద్దుటలో నిమగ్నమై ఉందని పాఠశాల యాజమాన్యం ఈ సందర్భంగా చెప్పారు.

ఆధార్ గుర్తింపు మాత్రమే
పుట్టిన తేదీ చెల్లదు

విశాలాంధ్ర - చోడవరం : ఆధార్ కేవలం గుర్తింపు కోసమే అని, పుట్టిన తేది ధృవీకరణ చెల్లదని, జారీ సంస్థ యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యూ.ఐ.డీ.ఏ.ఐ) కీలక నిర్ణయం తీసుకుంది. పుట్టిన తేదీ ధ్రువీకరణకు ఇక నుంచి ఆధార్ చెల్లదని స్పష్టం చేసింది ఈ మేరకు ఇక నుంచి జారీ చేస్తున్న ఆధార్ కార్డుల్లో ఈ విషయాన్ని కార్డుపైనే పేర్కొంటోంది. కొత్తగా ఆధార్ కార్డు ప్రింట్ తీసుకునే వారందరికీ కార్డుపై ఆధార్ అనేది గుర్తింపు రుజువు మాత్రమేనని, పౌర సత్వం లేదా పుట్టిన తేదీకి కాదు అని ప్రచురితమై వస్తోంది. గతంలో సన్ ఆఫ్ డాటర్ ఆఫ్ వైఫ్ ఆఫ్ అని బంధుత్వం కూడా ఉండగా, రెండేళ్ల కింద దాన్ని తొలగించి, దాని స్థానంలో కేరాఫ్ అని ప్రచురిస్తోంది.

రాగూర్ ఫార్మా కంపెనీలో ప్రమాదం
ఒకరికి గాయాలు

విశాలాంధ్ర - పరవాడ : జె.ఎన్ ఫార్మసిటీలోని రాగూర్ లేబోరేటరీ పరిశ్రమలో శనివారం సాయంత్రం ప్రమాదం చోటు చేసుకుంది. లీకవుతున్న హెచ్ సి ఎల్ ట్యాంక్ బోల్ట్ బిగిస్తుండగా ఒక్క సారిగా సాల్వెంట్ బయటకు వచ్చింది. దీంతో సాయిరామ్ అనే కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే యాజమాన్యం అతన్ని విశాఖలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు గని శెట్టి సత్యనారాయణ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించి కంపెనీ యాజమాన్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా ఇదే కంపెనీలో జరిగిన ప్రమాదంలో ఓ కార్మికుడు మృతి చెందాడన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లనే ఈ కంపెనీలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అధికారులు స్పందించి భద్రతా ప్రమాణాలు పాటించని కంపెనీ యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయనున్నట్లు గనిశెట్టి తెలిపారు.

21వ సీపీఐ మండల సమితి సమావేశం
మండల కార్యదర్శి ఇరువాడ దేవుడు

విశాలాంధ్ర - కొయ్యూరు : భారత కమ్యూనిస్టు పార్టీ మండల సమితి సమావేశాన్ని ఈనెల 21న నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి ఇరువాడ దేవుడు తెలిపారు. మండలంలోని బంగారంపేట పంచాయతీ గుమ్మలపాలెం గ్రామంలో నిర్వహించనున్న ఈ సమితి సమావేశంలో 2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి చర్చించడం జరుగుతుందన్నారు. పాడేరు నియోజకవర్గంలో సిపిఐ అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలుస్తారని అందుకు వీలుగా తగు ప్రణాళికలు రూపొందించే విధంగా ఈ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పార్టీ కార్యకర్తలు అంతా సమిష్టిగా పనిచేయాలని దేవుడు పిలుపునిచ్చారు. కావున మండల వ్యాప్తంగా గల సిపిఐ నేతలు ముఖ్య కార్యకర్తలు సమితి సభ్యులు ఈ సమావేశానికి విధిగా హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ప్రజలను మోసం చేస్తున్న వైకాపా ప్రభుత్వం
అధ్వాన స్థితిలో రోడ్లు.... జనసేన టిడిపి నిరసన గలం

విశాలాంధ్ర - ఆనందపురం : రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా పూర్తి అధ్వాన స్థితిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్లు చాలా దరిద్రంగా ఉన్నాయని, ప్రజలను మోసం చేస్తూ గ్రామాల్లో ఇప్పటివరకు కూడా సిమెంట్ రోడ్డు గాని ఎటువంటి రోడ్డును కూడా నిర్మించలేని పరిస్థితి ప్రధాన రహదారులైతే గుంతలు ఏర్పడి రోడ్డు ప్రమాదాలు జరిగి నిత్యం అనేక మంది చనిపోతున్నారు, జనసేన టిడిపి అంటే వైకాపాకు ఓటమి అని ఈరోజు ప్రతి గజంకు రోడ్డుపై ఒక గుంత ఉందని అభివృద్ధి అనే పేరు చెప్పి ప్రజలను వైసిపి మోసం చేస్తుందని అలాగే ఇరు పార్టీలు ఎక్కడైతే నిరసన ర్యాలీ చేపడుతున్న ఏరియాలో అప్పటికప్పుడు నాసిరకం రోడ్లు నిర్మించారని భీమిలి టిడిపి జనసేనఇన్చార్జులు కోరాడ రాజబాబు, సందీప్ పంచకర్ల తెలిపారు. శనివారం ఆనందపురం మండలంలో రామవరం రోడ్డు వద్ద ఇరు పార్టీలు సంయుక్తంగా నిరసన కార్యక్రమం చేపట్టి,జగన్మోహన్ రెడ్డి పథకాలను ప్రజలకు అన్ని నేరుగా వారి ఎకౌంట్లో జమ చేస్తున్నామని డబ్బాలు కొట్టుకోవడం తప్ప అభివృద్ధి అనేది ఇక్కడ శూన్యమని ఈరోజు రాష్ట్ర ప్రజలు రోడ్లపై నడవాలంటే అడుగడుగునా గుంతలు ఏర్పడి ప్రజలు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు అనేక ప్రమాదాలు జరిగినప్పటికీ కూడా ప్రభుత్వంలో ఎటువంటి చలనం లేదని అభివృద్ధి అంటే డబ్బులు ఇవ్వడం కాదని ప్రజలకు నిత్యావసరమైన పనులను పూర్తి చేయాలని వైకాపా ప్రభుత్వంలో ఈరోజు వరకు కొత్త రోడ్లు మాటేమో కానీ ఉన్న పాత రోడ్లు కూడా కనీసం గుంతలు కూడా వేయలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి జనసేన టిడిపి ఇన్చార్జిలు రాజబాబు, సందీప్, జనసేన నాయకులు, శీను, బాబు, చంద్రరావు, మజ్జి శ్రీను, కృష్ణయ్య,గోవిందు, బాలు, టిడిపి నాయకులు, గంటా నూకరాజు ,మీసాల సత్యనారాయణ, బొద్దాపు శ్రీను, మల్లికార్జున్ రావు, భీమిలి ,టిడిపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఆక్రమణలు, అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పరవాడ : పరవాడ మండలంలో జరుగుతున్న భూ ఆక్రమణలు, అక్రమ గ్రావెల్ తవ్వకాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, పరవాడ జడ్పిటిసి పైల సన్యాసిరాజు కోరారు. విశాఖ జిల్లా పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన సర్వసభ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది వర్షాభావం కారణంగా రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. కావున అనకాపల్లి జిల్లా పరవాడ మండలాన్ని పూర్తిగా కరువు మండలంగా ప్రకటించాలని కోరారు. దీంతో పాటు మండలంలో ప్రభుత్వ భూముల ఆక్రమణను అరికట్టాలన్నారు. ఆక్రమణలను అడ్డుకోడంతో పాటు ప్రభుత్వ అనుమతుల్లేకుండా అనధికారికంగా జరుగుతున్న అక్రమ క్వారీలపై తక్షణమే ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ మధ్య కాలంలో మండలంలోని వివిధ గ్రామాలలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు విచ్చల విడిగా జరుగుతున్నప్పటికీ రెవిన్యూ యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న గ్రావెల్ మాఫీయాను అరికట్టేందుకు జిల్లా మైనింగ్ ఏడి, ఆర్డీవో, పోలీస్ సంబంధిత శాఖాధికారులు చర్యలు చేపట్టాలని పిఎస్ రాజు కోరారు.

ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - రాంబిల్లి : మండలంలో మురకాడ, దిమిలి-మత్రిపాలెం ఆర్ అండ్ బి రోడ్లు నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారాయని సన్నయ్య శనివారం నాడు విలేఖరులతో అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా మురకాడ జంక్షన్ వద్ద గల రైస్ మిల్ మలుపు వద్ద లోతైన పంటకాలువ ఉందని అక్కడి సమీపంలో రైతు భరోసా కేంద్రం ఉండటంతో ఆ కేంద్రానికి భారీ వాహనాలతో లోడ్ లు వచ్చినప్పుడు కూడా పలుసార్లు ప్రమాదాలు చోటుచేసుకుంటాయన్నారు. అదే విధంగా పాలు కేంద్రం వద్ద రోడ్డు పక్కనే పొలాలు ఉండటంతో భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు.ఈ సమస్యపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఆ ప్రమాదకర మలుపు వద్ద కల్వర్టు నిర్మించి,ప్రయాణికులను ప్రమాదాల బారిన పడకుండా చూడాలని ఉన్నతాధికారులను కోరుతున్నారు.

ఉపకార వేతనాలకు నవంబర్ 30 వరకు గడువు

విశాలాంధ్ర - రావికమతం : 2023-24 విద్యా సంవత్సరంనకు గాను దివ్యాంగ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న జాతీయ ఉపకార వేతనాలు పొందుటకు 9 మరియు 10 చదువుతున్న దివ్యాంగ విద్యార్థులు నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్ %https://scholarships.gov.in%లో ఈ నెల 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు, జగన్నాథ నాయుడులు తెలిపారు. మేడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు శనివారం మాట్లాడుతూ గత సంవత్సరం మన మండలం నుండి 36 మంది దివ్యాంగ విద్యార్థులు జాతీయ ఉపకార వేతనాలుకు ఎంపికయ్యారని, వారికి మూడు లక్షల 24 వేల రూపాయలు వారి అకౌంట్లో జమ చేయడం జరిగిందని, అలాగే ఈ సంవత్సరం కూడా వారు 30వ తేదీలోగా రెన్యూవల్ చేసుకోవాలని అన్నారు. అలాగే కొత్తగా అప్లై చేసేవారు వారి యొక్క ఆధార్ కార్డు, యు.డి.ఐ.డి కార్డు, రేషన్ కార్డు, ఫోటో, సదరం సర్టిఫికెట్, బ్యాంక్ ఎకౌంట్, కుల ధృవీకరణ పత్రములుతో నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్ లో ఈనెల 30వ తేదీ లోగా అప్లై చేసుకోవాలని అన్నారు. నేషనల్ స్కాలర్షిప్ కు ఎంపికైన శారీరక వైకల్యం గల దివ్యాంగ విద్యార్థులకు సంవత్సరానికి 9000 రూపాయలు, మానసిక మరియు దృష్టి వైకల్యం దివ్యాంగ విద్యార్థులకు 11 వేల రూపాయలు, కస్తూరిబా పాఠశాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు రూ 14,600/- చొప్పున మంజూరు కావడం జరుగుతుందని అన్నారు.

కురిడి, సాగర సచివాలయ సిబ్బందితో పథకాలపై ముఖాముఖి

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : కురిడి సాగర పంచాయితీ కేంద్రాల సచివాలయ సిబ్బంది గ్రామ యూత్ లీడర్స్ లతో శుక్రవారం స్థానిక సర్పంచ్ తౌడమ్మ, సెక్రటరీ వాలి భాష నేతృత్వంలో నేచర్ సంస్థ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై క్షేత్రస్థాయి యూత్ లీడర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్, ఎంపిటిసి దేవదాసు మాట్లాడుతూ సంక్షేమ పథకాలపై అర్హులైన అందరికీ పథకాలు అందేలా అవగాహన కల్పించడం చాలా సంతోషకరమన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో ఉన్న యువతి యువతకు డిజిటల్ నాలెడ్జిపై అవగాహన కల్పించి సంక్షేమ పథకాల యొక్క ప్రాముఖ్యత గురించి వివరించడం చాలా ఆనందదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది యూత్ లీడర్స్ నేచర్ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సెల్ టవర్ నిర్మాణం జరిగితే ప్రాణాలు వదులుతాం

పొర్లు పాలెం గ్రామస్తులు హెచ్చరిక

విశాలాంధ్ర - రావికమతం : కనీస సౌకర్యాలు కల్పించలేని ప్రభుత్వం సెల్ టవర్ నిర్మాణానికి ఉత్సాహం చూపడం పట్ల పొర్లు పాలెం గ్రామస్తులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో తట్టబంద పంచాయతీ పొర్లు పాలెం గ్రామంలో సర్వేనెంబర్ 39 -2 ప్రభుత్వ స్థలంలో బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ నిర్మాణానికి అవసరమైన స్థలం అప్పగించుటకు తాసిల్దార్ మహేశ్వరరావు సర్వే సిబ్బందితో పాటు శనివారం వెళ్లారు. విషయం తెలుసుకున్న ఎంగలి వెంకన్న రాజారావు తదితర గ్రామస్తులు బిఎస్ఎన్ఎల్ టవర్ నిర్మాణానికి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సెల్ టవర్ నిర్మాణం వలన తాము ప్రాణాంతక వ్యాధులకు గురవుతామని ఆందోళన వ్యక్తం చేశారు ఈ కారణంగా టవర్ నిర్మాణం చేయొద్దని నిరసన వ్యక్తం చేశారు ఇదిలా ఉండగా తమ గ్రామస్తులు ఫ్లోరైడ్ త్రాగు నీరు వలన వివిధ రోగాలకు గురవుతున్నామని ఈ సమస్యకు పరిష్కారానికి రక్షిత మంచినీటి పథకం నిర్మించాలని, శిధిలమైన పాఠశాల భవనం స్థానంలో కొత్త భవనం నిర్మించాలని, అంగన్వాడి కేంద్రం మంజూరు చేయాలని గత కొంతకాలంగా ప్రజా ప్రతినిధులను కోరుతున్నామన్నమని వీటిపై ఎటువంటి స్పందన లేదని గ్రామస్తులు తాసిల్దార్ దృష్టికి తీసుకొచ్చారు ప్రభుత్వం దయతలిచి తమ తమ అవసరాలకు నిధులు మంజూరు చేస్తే వీటి నిర్మాణం కోసం ప్రస్తుతం సెల్ టవర్ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని తమ గ్రామస్తులంతా కేటాయించు కోవాలని తీర్మానించు కున్నామన్నారు. దీనికి విరుద్ధంగా సెల్ టవర్ నిర్మాణానికి స్థలం అప్పగిస్తే ప్రాణత్యాగా నికైనా సిద్ధమని హెచ్చ రించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మహేశ్వరరావు మాట్లాడుతూ టవర్ నిర్మాణానికి స్థలం కేటాయించాలన్న జిల్లా కలెక్టర్ ఆదేశాలు మాత్రమే తాము అమలు చేస్తున్నామని దీనిలో తమ వ్యక్తిగత ప్రయోజనాలు ఏమీ లేవని ప్రజలకు వివరించారు. ఈ గ్రామంలో ప్రభుత్వ భూమి వేరే ప్రాంతాల్లో ఉందని గ్రామస్తులు అంగీకారంతో నే సెల్ టవర్ నిర్మిస్తామని తెలిపారు. సర్పంచ్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు పంచాయతీ పరిధిలో సెల్ టవర్ నిర్మాణానికి పంచాయతీ ఆమోదం తీసుకోకపోవడంపై సర్పంచ్ గోకివాడ రమణ ఆగ్రహం వ్యక్తం చేశారు తన పరిధిలో ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టిన శాశ్వత నిర్మాణాలు తలపెట్టిన విధిగా పంచాయతీ ఆమోదం పొందవలసి ఉందన్నారు దీనికి విరుద్ధంగా వ్యవహరించిన ప్రభుత్వ శాఖ అధికారులపై పంచాయతీరాజ్ చట్టప్రకారం తగు చర్యలు తీసుకోవాలని కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశామన్నారు.

గాజువాక సర్వతోముఖభివృద్ధి లక్ష్యంగా యాక్షన్ ప్లాన్

జోన్ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశంలో కమీషనర్

విశాలాంధ్ర - గాజువాక : గాజువాక సర్వతోముఖభివృద్ధి లక్ష్యంగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తామని జవీఎంసీ కమీషనర్ సి ఎమ్ సాయికంత్ వర్మ స్పష్టం చేసారు. శనివారం జోన్ అభివృద్ధి పనులపై జరిగిన సమీక్ష సమావేశంలో కమీషనర్ మాట్లాడారు. గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆ జోన్ కార్పొరేటర్లు, జివిఎంసి అధికారులతో కలసి సమీక్షలో పాల్గొన్నారు.

ఈ సమావేశానికి అద్యక్షత వహించిన శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ, గాజువాకలో గల 17 పంచాయితీలు జివిఎంసిలో విలీనం అయినప్పటి నుండి సుమారు 10 సంవత్సరాల నుండి అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి స్థాయిలో జరగలేనందున పలు ప్రధాన సమస్యలు ఇప్పటికి పెండింగులో వున్నాయని జివిఎంసి కమీషనర్ కు తెలిపారు. 20 వార్డు లు గల గాజువాక అభివృద్ధి చాలా వెనుకబడి వుందని, భారీ వర్షాలకు పెద్ద గెడ్డలు పొంగి పొర్లడం వలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రదానంగా గాజువాక పారిశ్రామిక ప్రాంతం అయినందున ఎక్కువ ఆదాయం గాజువాక నుండే జివిఎంసికి చేకూరుతుందన్నారు. గాజువాకలో పలు రోడ్లు, కాలువలు, పార్కు, స్మశాన వాటికలు, క్రీడాప్రాంగణాలు ఇప్పటికే జివిఎంసి కల్పించవలసి వున్నదని, ఆ దిశగా గాజువాక ప్రాంత జివిఎంసి కార్పొరేటర్ లు వారి వారి వార్డులలో సమస్యలను విన్నవించుకొనుటకు ఈ రోజు ఈ సమావేశానికి రావడం జరిగినదని కమీషనర్ కు శాసన సభ్యులు తెలిపారు. ఈ రోజు గాజువాక కార్పొరేటర్ లు తెలుపుతున్న సమస్యలను పరిష్కరించమని శాసన సభ్యులు కమీషనర్ ను కోరారు.అనంతరం కమీషనర్ స్పందిస్తూ, గాజువాకలో అభివృద్ధి పనులను చేపట్టాలని, పెండింగ్లో ఉన్న పలు పనులను పరిష్కరించాలని, అవసరమగు చోట మౌలిక సదుపాయాలు కల్పించాలని గాజువాక శాసన సభ్యులు తనకు పలుమార్లు కలసి సమస్యలను పరిష్కరించమని కోరడం జరిగినదని కార్పొరేటర్లకు కమీషనర్ తెలుపుతూ..,

కార్పొరేటర్లు వారి వారి వార్డులలో గుర్తించిన సమస్యలను తెలుపమని కార్పొరేటర్లను కమీషనర్ కోరారు. అనంతరం కార్పొరేటర్ లు తిప్పల వంశి రెడ్డి, దల్లి గోవింద రాజు, ఇమ్రాన్ మొహమ్మద్, పళ్ళ శ్రీనివాస రావు, గుడివాడ సాయి అనుష, కాకి గోవింద రెడ్డి, వురుకుటి రామచంద్ర రావు, అప్పరి జోసెఫ్ స్టాలిన్, భూపతిరాజు సుజాత, పులి లక్ష్మి భాయి, గందం శ్రీనివాస్, బట్టు సూర్య కుమారి, బొడ్డు గంగ రావు, రౌతు శ్రీనివాస్, లీల కోటేశ్వర రావు, బోడ జగన్నాథం, మొల్లి ముత్యాలు, మాట్లాడుతూ నేషనల్ హైవే సర్వీస్ రోడ్లునందు, హైవే అనుకొని వున్న రోడ్ల పై రవాణా సౌకర్యానికి అంతరాయానికి గురవుతున్న ఆక్రమణలను తొలగించాలని, పలు చోట్ల కొండవాలు ప్రాంతాలు ఉన్నందున మంచి నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, ఓపెన్ జిమ్ లు, పలు చోట్ల త్రవ్విన రోడ్లను పూడ్చి కొత్త రోడ్లు వెయ్యాలని, స్మశాన వాటికలు నిర్మించాలని, ఉన్న స్మశాన వాటికలలో మౌలిక సదుపాయాలను, ఎలక్ట్రికల్ క్రిమినేషన్ మెషిన్ ఏర్పాటు చెయ్యాలని, కణితి రోడ్ల విస్తరణలో డ్రైన్లు వేసి రోడ్లు మరమత్తు చేయాలని, పలు చోట్ల కాల్వేర్ట్ ల క్రింద మంచి నీటి పైప్ లైన్ లను మార్చి వేసి మంచి నీటి సరఫరాను కలుషితం లేకుండా చూడాలని, 73, 74, 76, 77 వార్డ్ లలో ప్రధాన గెడ్డలు సమస్యలు పరిష్కరించాలని, నడుపూరు రోడ్ పూర్తి చేయాలని జగ్గు జంక్షన్ నుంచి గంగవరం రోడ్ వరకు లైట్ లు వేయాలని, ఏరాడ బీచ్, అప్పికొండ బీచ్అభివృద్ధి చేసి ఆ రహదారిలో ఎలక్ట్రికల్ పోల్స్ వేసి వీది దీపాలను అమర్చాలని, గంట్యాడ నుండి గంగ వరం వరకు రోడ్ బాగు చేసి విద్యుత్ లైన్ ను వేయాలని, గాజువాక నుండి 65 వ వార్డ్ వరకు కాలువను బాగు చేయాలని, పలు చోట్ల ఉన్న ఖాళీ స్థలాలలో కళ్యాణ మండపాలు, ఇండోర్, ఔట్డోర్ స్టేడియంలు నిర్మించాలని, ఆదర్శ గ్రౌండ్ ను అభివృద్ధి చేయాలని, నరవలో హైవే రోడ్లో కోనేరు ను అభివృద్ధి చేసి త్రాగు నీరుకి ఉపయోగపడేలా చూడాలని, విలీన గ్రామాలలో వేలకొలది వున్నా గృహాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ రహదారులను విస్తరించాలని, ప్రధానంగా బాలచెరువు రోడ్లో, గాజువాకలో పార్కింగ్ సమస్య ఎక్కువగా ఉన్నందున ఆక్రమణలను తొలగించాలని, గాజువాక ప్రాంతంలో పరవాడ, అగనంపూడి, లంకెలపాలెం లో పరిశ్రమలు ఎక్కువగా ఉన్నందున రోడ్లపై భారీ వాహనాలు రవాణా వలన పోల్యుషన్ ఎక్కువ అవుతుందని సమస్యలు వివరించారు. అనంతరం కమీషనర్ స్పందిస్తూ ప్రజలకు, ట్రాఫిక్ నకు అంతరాయం లేకుండా షీలానగర్ నుండి అనకాపల్లి వరకు సర్వీస్ రోడ్ లో అక్రమణ లను తొలగించాలని, పాట్చ్ వర్క్ లను గురించి పూర్తి చేయాలని చీఫ్ ఇంజనీర్ పి.రవి కృష్ణ రాజు ను, సూపరింటెండింగ్ ఇంజనీర్ గోవిందరావును, ఎసిపి శ్రీలక్ష్మిని కమీషనర్ ఆదేశించారు. రాజీవ్ స్టేడియం అభివృద్ధికి ఎస్టిమేట్ వేయించి మొదలు పెడతామని, కార్పొరేటర్లు ఇప్పుడు తెలిపిన సమస్యల పై గాజువాకలో అన్ని వార్డ్ లలో పర్యటిస్తానన్నారు. అధికారులతో సమావేశమై గాజువాక అభివృద్ధికి అధిక ప్రాదాన్యతనిచ్చి పనులను పూర్తి చేసి సమస్యలను పరిష్కారిస్తామని, ప్రజలకు అంతరాయం, అసౌకర్యం కలుగకుండా, పలు రోడ్ లను అభివృద్ధి చేసి, నిత్యం మంచి నీటి సరఫారాను అందిస్తానని కమీషనర్ శాసన సభ్యులకు, కార్పొరేటర్ల కు తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో చీఫ్ ఇంజనీర్ పి.రవికృష్ణ రాజు, 6వ జోనల్ కమీషనర్ సింహాచలం, చీఫ్ మెడికల్ ఆఫీసర్ అఫ్ హెల్త్ డా.నరేష్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ అఫ్ హార్టికల్చర్ దామోదర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దిలీప్, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.